neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 29 బుధవారం, ఏప్రిల్ 2026 సంపుటి : 15 సంచిక :355 పేజీలు 12 వెల : 5/-

## తెలంగాణలో పెరిగిన ఎండల తీవ్రత..!

- ఇప్పటికే వడదెబ్బకు ముగ్గురు మృతి
- భారీగా పెరిగిన విద్యుత్ వినియోగం

**హైదరాబాద్,ఏప్రిల్28నీలగిరి వార్త:**

తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. ఉష్ణోగ్రతలు భారీగా పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మధ్యాహ్న సమయంలో బయటకు రావడం కష్టంగా మారింది.





## సిక్కిం ఆవిర్భావ దినోత్సవం

- పిల్లలతో కలసి ఫుట్‌బాల్ ఆడిన ప్రధాని

# సిటీ నిర్మాణం...



ప్రపంచ
దేశాలకు ధీటుగా నగర ప్రణాళిక
60 ఎకరాల్లో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణం
ఓఆర్ఆర్ పెద్ద అసెట్ కానుంది
అంతర్జాతీయ స్థాయి బస్ టెర్మినల్
మెట్రో విస్తరణతో అద్భుత కనెక్టివిటీ
ప్రజాప్రతినధులు సిటీ కోసం కృషి చేయాలి
మూడు బుల్లెట్ ట్రైన్స్ కేంద్రంగా శంషాబాద్
ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ నిర్మాణానికి
సిఎం రేవంత్ శంకుస్థాపన

**హైదరాబాద్,ఏప్రిల్28నీలగిరి వార్త:**

ఫ్యూచర్ సిటీ భవిష్యత్ తరాలకు వరమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందరి కృషితోనే ఫ్యూచర్ సిటీ నిర్మాణం జరుగుతోందని తెలిపారు. ఈ సిటీ నిర్మాణం అంత సులభం కాదన్నారు. అయితే పక్కా ప్రణాళికతో ప్రపంచ నగరాలకు దీటుగా నిర్మించబో తున్నామని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే నగరంలో తమనూ కలపాలని స్థానిక గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారని వెల్లడించారు. ప్రజల్ని అభివృద్ధిలో భాగస్వాములు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రేవంత్ చెప్పుకొచ్చారు.

## తెలంగాణ డిజిపిగా సివి ఆనంద్



- ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం

**హైదరాబాద్,ఏప్రిల్28నీలగిరి వార్త::**

తెలంగాణ కొత్త డీజీపీగా సీవీ ఆనంద్ నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. యుత్తం సీవీ ఆనంద్ హోం ఏప్రిల్ నెలాఖ రులో ప్రస్తుత డీజీపీ శివధర్ రెడ్డి పదవి విరమణ చేయసీనియర్ ఐపీఎస్ అధికారుల పేర్లు జాబితాను ఇటీవల యూపీఎస్సీ.. రాష్ట్ర ప్రభుత్వంతోపాటు 1994 బ్యాచ్‌కు చెందిన వినాయక్ ప్రభాకర్ ఆప్టే, సౌమ్యా మిశ్రా ఉన్నారు. వారిలో సీనియర్ అయిన సీవీ ఆనంద్‌ను రాష్ట్ర ప్రభుత్వం కొత్త డీజీపీగా ఎంపిక చేసింది.

## సిసి కెమరాలను సైతం హ్యాక్ చేస్తున్నారు

- అలాంటి పోలీస్ అధికారులను వదలం
- మాజీమంత్రి హరీష్ రావు హెచ్చరిక

**సంగారెడ్డి,ఏప్రిల్ 28 నీలగిరి వార్త:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. రేవంత్ మూర్ఖత్వం.. హిట్లర్‌ను మించిపోయిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌పై దాడి కేసులో జైల్లో ఉన్న బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నే క్రిశాంక్‌ను హరీశ్ పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లా డుతూ.. కొంత మంది ఐపీఎస్‌లు తమ ఫోన్‌లను.. ఇంటి ముందున్న సిసి కెమెరాలను హ్యాక్ చేస్తున్నారని ఆరోపించారు. బెంగళూరు నుంచి హ్యాకర్లను తీసుకొచ్చి తమపై నిఘా పెడుతున్నారన్నారు. 'అలాంటి అధికారులు జాగ్రత్త.. మీరు రిటైర్డ్ అయినా మిమ్మల్ని వదలం' అని హెచ్చరించారు.

## కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క అధ్యక్షతన సమీక్ష సమావేశం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షట్కర్, జిల్లా అధికార యంత్రాంగం పాల్గొన్నారు.జిల్లాలో తాగునీటి సరఫరా, సాగునీటి పరిస్థితి, సివిల్ సప్లై, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఎండాకాలంలో వడదెబ్బల నివారణ చర్యలు, అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న 99 సంక్షేమ, అభివృద్ధి పథకాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లా రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలవాలని అధికారులను దిశానిర్దేశం చేశారు.ముఖ్యంగా ఎండాకాలంలో జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నందున ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆరోగ్య శాఖను అప్రమత్తం చేశారు. ప్రతి గ్రామానికి తాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, సాగునీటి అవసరాలు కూడా సమయానికి తీర్చాలని అధికారులకు సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి ఆలస్యం లేకుండా పనులను వేగవంతం చేయాలని, అర్హులందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని పేర్కొన్నారు.ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే విధంగా సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని తెలిపారుప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ,కామారెడ్డి జిల్లా అభివృద్ధి విషయంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని అన్నారు. ప్రతి శాఖ సమన్వయంతో పనిచేస్తే జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలుస్తుందని పేర్కొన్నారు.సివిల్ సప్లై వ్యవస్థలో ఎటువంటి లోపాలు లేకుండా పేద ప్రజలకు నాణ్యమైన సరుకులు అందించాలని, తాగునీటి సమస్యలు ఎక్కడా తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.అలాగే ఎండాకాలంలో వడదెబ్బల నివారణకు గ్రామ స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్ మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాల సమన్వయంతో జిల్లాలో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.తాగునీటి, సాగునీటి ప్రాజెక్టులను సమర్థవంతంగా అమలు చేస్తే రైతులకు పెద్దగా ఉపశమనం లభిస్తుందని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగంగా పూర్తయ్యేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ అవసరమని సూచించారు.ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా అధికార యంత్రాంగం స్పందించాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. జిల్లా అభివృద్ధి లక్ష్యంగా అందరూ సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు.













## ఉద్యోగస్తుల జోలికొస్తే "ఊరుకోం"

ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి వార్నింగ్...



**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

మున్సిపల్ ఉద్యోగులపై జరిగిన అసాంఘిక చర్య పై తీవ్ర నిరసన మాజీ కార్పొరేటర్ గుగ్గిళ్ళ రమేష్ పై తగిన చర్యలుతీసుకోవాలి--ఉద్యోగుల జేఏసీ 27-04-2026 తేదీన మధ్యాహ్న సమయంలో చోటుచేసుకున్న సంఘటనలో మున్సిపల్ ఉద్యోగులపై జరిగిన అసాంఘిక చర్యను నిరసిస్తూ, ఈ రోజు ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయంలో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. సందర్భంగా జేఏసీ నాయకులు దారం శ్రీనివాస్ రెడ్డి మరియు మడిపెల్లి కాళీ చరణ్ మాట్లాడుతూ, మాజీ కార్పొరేటర్ గుగ్గిళ్ళ రమేష్ విధుల్లో ఉన్న మున్సిపల్ ఉద్యోగులపై దుర్భాషలాడుతూ, తన అసభ్య పదజాలంతో అవమానకరంగా ప్రవర్తించడం తీవ్రంగా ఖండనీయమని పేర్కొన్నారు.మున్సిపల్ ఉద్యోగులు ఎల్లప్పుడూ ప్రభుత్వ ఆదేశాలు, చట్టాలు మరియు నియమావళి మేరకు తమ విధులను నిర్వర్తిస్తారని, ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా ఎటువంటి చర్యలను చేపట్టరని వారు స్పష్టం చేశారు. అయినప్పటికీ, ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి తమ అభీష్టం మేరకు వ్యవహరించాలంటూ ఉద్యోగులపై ఒత్తిడి తేవడం అనేది ప్రజాస్వామ్య వ్యవస్థలో అనుచితమని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎట్టి పరిస్థితుల్లో, ఉద్యోగుల జేఏసీ తరఫున మాజీ కార్పొరేటర్ గుగ్గిళ్ళ రమేష్ గారు మున్సిపల్ ఉద్యోగులకు బహిరంగంగా, బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ఉద్యోగుల జేఏసీ పిలుపు మేరకు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు.అదేవిధంగా, స్థానిక మున్సిపల్ కమిషనర్ గారు కార్యాలయంలో అందుబాటులో లేకపోవడంతో అసిస్టెంట్ కమిషనర్ శ్రీమతి సువార్త గారికి జేఏసీ నాయకులు వినతిపత్రం సమర్పించడం జరిగింది. అనంతరం గౌరవ మేయర్ గారితో ఫోన్ ద్వారా సమాచారం ఇస్తు వారితో మాట్లాడి మొత్తం విషయాన్ని కూలంకషంగా వివరించగా, మేయర్ గారు సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.కాబట్టి, గౌరవ కమిషనర్ గారు ఈ వ్యవహారాన్ని అత్యంత కీలకమైన విషయంగా పరిగణించి, గుగ్గిళ్ళ రమేష్ గారిని పిలిపించి మున్సిపల్ ఉద్యోగులకు బేషరతుగా క్షమాపణ చెప్పించవలసిందిగా, అలాగే భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా మున్సిపల్ ఉద్యోగులకు తగిన రక్షణ, భరోసా కల్పించవలసిందిగా ఉద్యోగుల జేఏసీ వినమ్రంగా కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు మరియు ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి గెస్ట్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మరియు ఎంప్లాయిస్ జేఏసీ కన్వీనర్ మడిపల్లి కాళీ చరణ్ కార్యదర్శి డాక్టర్



అరవింద్ రెడ్డి కేంద్ర సంఘం నాయకులు సర్దార్ హర్మేందర్ సింగ్ పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ కార్యదర్శి వెలిచాల సుమంతరావు రూరల్ అధ్యక్షుడు కోడూరి వాస్తవి గౌడ్ కార్యదర్శి కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట రామస్వామి కార్యదర్శి శంకర్ మున్సిపల్ ఉద్యోగులు సునీల్ శ్యామ్ నరసయ్య నాయకులు అభినయ్ రెడ్డి రామ్మోహన్ లవ కుమార్ కరుణాకర్ రాజేష్ ఉద్యోగులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడి తక్కువ. రాబడి ఎక్కువ.







ఆదర్శంగా నిలిచిన రైతు జానకి రామారావు

మట్టిలో 'మాణిక్యం': సేంద్రియ సాగుతో సిరులు పండిస్తున్న రైతు

దేవరకొండ రైతు జానకిరామారావు సరికొత్త రికార్డు

**దేవరకొండ నీలగిరి వార్త**

వ్యవసాయం దండగ కాదు.. పద్ధతి మార్చాలే కానీ పండగే అని నిరూపిస్తున్నారు ఆ రైతు. రసాయన ఎరువుల ఖర్చుతో సాగు భారమై రైతులు ఆవేదన చెందుతున్న తరుణంలో, ప్రకృతి సిద్ధమైన సాగుతో లాభాల బాట పట్టారు దొంతినేని జానకిరామారావు. దేవరకొండ మండలం కొండభిమనపల్లి గ్రామానికి చెందిన ఆయన, తన రెండు ఎకరాల పొలంలో సేంద్రియ పద్ధతిలో మామిడి తోటను సాగు చేస్తూ జిల్లాలోని రైతులందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.

**ఖర్చు తగ్గింది.. భూసారం పెరిగింది!**

జానకిరామారావు తన రెండు ఎకరాల భూమిలో పండ్ల తోటల సాగును ఎంచుకున్నారు. అయితే, అందరిలా రసాయన ఎరువులు, ఖరీదైన పురుగుమందుల జోలికి వెళ్లలేదు. కేవలం పశువుల ఎరువు, వేప పిండి వంటి ప్రకృతి సిద్ధమైన ఎరువులనే వాడారు. దీనివల్ల గతంతో పోలిస్తే సాగు ఖర్చు భారీగా తగ్గింది. "ఒకప్పుడు మందుల కోసమే వేల రూపాయలు ఖర్చు అయ్యేది, ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. తక్కువ పెట్టుబడితోనే నాణ్యమైన పంటను పొందుతున్నాను" అని ఆయన ధీమాగా చెబుతున్నారు.

**విషరహితమైన పండ్లు..**

మార్కెట్‌లో ఫుల్ డిమాండ్!
ప్రస్తుతం పండ్లను త్వరగా పండించడానికి గ్యాస్, రసాయనాలు వాడుతున్న రోజుల్లో.. జానకిరామారావు పండించే మామిడి పండ్లకు మార్కెట్‌లో ప్రత్యేక గుర్తింపు లభిస్తోంది. సేంద్రియ పద్ధతిలో పండటం వల్ల ఈ పండ్లు ఎంతో రుచిగా, సువాసనతో ఉండటమే కాకుండా, ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. దీంతో వినియోగదారులు తోట వద్దకే వచ్చి మరీ మామిడి పండ్లను కొనుగోలు చేస్తున్నారు.

**ఆదర్శప్రాయుడు ఈ అన్నదాత**

వ్యవసాయంలో ఆత్మీయతను, ప్రకృతిని మేళవించి జానకిరామారావు సాధిస్తున్న ఈ విజయం చుట్టుపక్కల గ్రామాల్లో చర్చనీయాంశమైంది. సాగులో ఆటుపోట్లను తట్టుకుంటూ, పర్యావరణానికి మేలు చేస్తూ ఆయన గడిస్తున్న లాభాలు చూసి తోటి రైతులు కూడా సేంద్రియ సాగు వైపు మొగ్గు చూపుతున్నారు.
"రైతులకు నా విన్నపం ఒకటే.. రసాయనాలతో భూమిని విషపూరితం చేయవద్దు. ప్రకృతి సిద్ధంగా పండిస్తే లాభంతో పాటు ప్రజలకు ఆరోగ్యాన్ని కూడా అందించవచ్చు. నా రెండు ఎకరాల తోట నాకు ఎంతో తృప్తినిస్తోంది." దొంతినేని జానకిరామారావు, రైతు.ప్రభుత్వాలు, అధికారులు సైతం ఇలాంటి రైతులను ప్రోత్సహిస్తే, మరింత మంది రైతులు సేంద్రియ సాగు వైపు అడుగులు వేసే అవకాశం ఉంది.

# శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్





దేవరకొండ కోఆప్షన్ సభ్యుడిగా గార్లపాటి దామోదర్ ఏకగ్రీవం

గార్లపాటి దామోదర్ పార్టీ పట్ల నిబద్ధత కలిగిన వ్యక్తి

మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు

ప్రజల కోసం పనిచేయాలి మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మున్సిపాలిటీలో కోఆప్షన్ సభ్యుల ఎన్నిక మంగళవారం జరిగింది. మున్సిపల్ చైర్మన్ చైర్పర్సన్ వైస్ చైర్మన్ కౌన్సిల్ సభ్యులతో నలుగురు అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ తెలిపారు. నియామక పత్రాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా కమిషనర్ అందజేశారు .దేవరకొండ పట్టణంలోని 16వ వార్డుకు చెందిన గార్లపాటి దామోదర్ ను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఆయన జనరల్ విభాగానికి నామినేషన్ వేయగా గతంలో వార్డు సభ్యుడుగా ఎంపీటీసీగా పనిచేసిన అనుభవం దృష్టిలో ఉంచుకొని ఆయన కోఆప్షన్ ఎన్నికను ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కోఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన గార్లపాటి దామోదర్ మాట్లాడుతూ తన ఎన్నికకు పూర్తి సహకరించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ కు మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్ పర్సన్ కు కౌన్సిలర్లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. తనను ఎంపిక చేయడానికి కేవలం తను గతంలో ప్రజా ప్రతినిధిగా పనిచేసిన అనుభవం వివాద రహితుడిగా కొనసాగినందుకే తనకు కోఆప్షన్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేసి వార్డు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా మునిసిపల్ లో కోఆప్షన్ సభ్యునిగా పనిచేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ,మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ ,మాజీ కౌన్సిలర్ పొన్నబోయిన భూదేవి, సైదులు కౌన్సిలర్లు తదితరులు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కళాశాల గోడ పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**దేవరకొండ నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక విద్యతో పాటు ఉన్నత విద్య వరకు అధిక ప్రాధాన్యతిస్తూ నాణ్యమైన విద్య అందించడం కోసం ప్రభుత్వ కళాశాల ఏర్పాటుతోపాటు దేవరకొండ నియోజకవర్గం విద్యా హబ్ గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మంగళవారం మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్) దేవరకొండ 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన కళాశాల గోడపత్రికను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ చేతులమీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాహవత్ రవి మాట్లాడుతూ కళాశాల పూర్వ విద్యార్థి, ప్రస్తుత దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కళాశాల బ్రోచర్ ఆవిష్కరించడం ఎంతో ఆనందకరమైన విషయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అర్జున్ కోఆర్డినేటర్ జి.కోటయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ ఎ దోస్త్ కోఆర్డినేటర్ సి.లింగమయ్య, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ జి.లింగారెడ్డి తదితర కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.




# దేవరకొండ మున్సిపాలిటీలో నలుగురు కోఆప్షన్ సభ్యులు ఎన్నిక

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని మున్సిపాలిటీలో నాలుగు కోఆప్షన్ సభ్యులకు ఎన్నికలు జరిగాయి. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ అధ్యక్షతన జరిగిన కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది . మొదటగా అందుకు సంబంధించిన గైడ్లైన్స్ లను కమిషనర్ చదివి వినిపించారు. అనంతరం ఒక్కొక్కరిగా పేర్లను ప్రకటించగా జనరల్ స్థానానికి గార్లపాటి దామోదర్ జనరల్ మహిళా స్థానానికి నేతాల భాగ్యలక్ష్మి మైనార్టీ మహిళా విభాగానికి ఏ కుల సిపోరమ్మ సిపిఐ పార్టీ నుండి మైనార్టీ కి మైనోద్దీన్ ను ఏకగ్రీవంగా సభ్యుల ఆమోదంతో ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ తబుస్సు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ నలుగురు ఎన్నిక పట్ల దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.



# కోఆప్షన్ సభ్యుడుగా ఎన్నికైన గార్లపాటి దామోదర్

## అభినందించి శాలువతో సన్మానించిన మాజీ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహా

## అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేసిన 16వ వార్డు పార్టీ నాయకులు ప్రజలు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని 16 వార్డుకు చెందిన మాజీ ఎంపీటీసీ కౌన్సిలర్ గార్లపాటి దామోదర్ దేవరకొండ మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యులుగా ఎన్నిక కావడం పట్ల దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, 16 వ వార్డు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు బంధువులు అభినందనలు తెలుపుతూ కేక్ కోసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ ఆలంపల్లి నరసింహ మాట్లాడుతూ గార్లపాటి దామోదర్ రాజకీయాల్లోనే కాకుండా అన్ని వర్గాలతో మంచి సంబంధాలు కొనసాగించేవాడని అన్నారు. నిజాయితీ నిబద్ధత కలిగిన వ్యక్తి కావడంతోనే స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆయన ఎన్నికను చేపట్టినట్లు తెలిపారు. ఆయన ఎన్నిక ను స్వాగతిస్తూ భవిష్యత్తులో సైతం మరిన్ని పదవులును అధిరోహించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాస వెంకటేశ్వర్లు, సాయి, బొడ్డుపల్లి భీష్మాచారి, గార్లపాటి శ్రీను, సముద్రాల ఆనంద్, ఎన్ ఎన్ చారి, ఆలంపల్లి మురళి, గార్లపాటి వినయ్, కోటేశ్వరరావు,



# మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలుగా ఏకుల శిపోరమ్మ

**దేవరకొండ క్యాపిటల్ ఇన్ఫర్మేషన్ ఏప్రిల్ 28**

దేవరకొండ పట్టణ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎన్నిక లాంఛనంగా జరిగింది. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ హాజరుకాగా మునిసిపల్ కమిషనర్ వైస్ చైర్మన్ కౌన్సిల్ సభ్యులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ ఏకుల సిపోరమ్మ ను ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిందని మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ తెలిపారు. గతంలో కౌన్సిలర్ గా పనిచేసిన అనుభవాన్ని మైనార్టీ వర్గంలోని మహిళా కేటాయించబడినటువంటి కౌన్సిల్ కో ఆప్షన్ ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఏ కుల శిపోరమ్మ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కు మున్సిపల్ చైర్పర్సన్ కు వైస్ చైర్మన్ కు కౌన్సిలర్లకు కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. వార్డు ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా మునిసిపల్ లో తన పాత్ర ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, వైఎస్ కరుణాకర్ , పొన్నెబోయిన సైదులు,సాయి చంద్ర గౌడ్, నజీర్ అహ్మద్, తదితరులు ఉన్నారు.



# దేవరకొండ మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యులను శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్











**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మున్సిపాలిటీ కో ఆప్షన్ ఎన్నికను పురపాలిక కార్యాలయంలో చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, కమీషనర్ పూర్ణ చందర్ గారి అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ ప్రత్యేక సమావేశం మరియు కో ఆప్షన్ సభ్యుల ఎన్నికల్లో పాల్గొని,నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన దేవరకొండ మున్సిపాలిటీ నాలుగురు కో ఆప్షన్ సభ్యులను అభినందించి, శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ఎన్నికైన సభ్యులు దేవరకొండ పట్టణ అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలపై కౌన్సిల్ సభ్యులకు సలహాలు సూచనలు అందజేయాలని కోరారు.కాంగ్రెస్ తరుపున బరిలో నిలిచిన నాలుగురు కోఆప్షన్ సభ్యులు ఏకగ్రీవంగా విజయం సాధించడంతో తమ పాలకవర్గానికి మరింత బలం చేకూరిందని తెలిపారు.

ఈ ఎన్నికల్లో 12 మంది కాంగ్రెస్ కౌన్సిల్ సభ్యులతోపాటు ఆరుగురు బీఆర్ఎస్ సభ్యులు, ఒక్కరు ఇండిపెండెంట్, ఒక్కరు బీజేపీ కూడా మద్దతు తెలుపుతూ చేయి ఎత్తి బలపరచడంతో నాలుగు స్థానాలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కైవసం చేసుకుంది. జనరల్ (జనరల్) – గార్లపాటి దామోదర్ జనరల్ (మహిళా) నేతాళ్ళ భాగ్యలక్ష్మి . మైనారిటీ ( జనరల్ ) ఎండి మైనోద్దీన్ మైనారిటీ (మహిళా) – ఏకుల శిపోరమ్మ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు అత్యుత్తమ సేవలను అందించాలని కో ఆప్షన్ సభ్యులను సూచించారు.దేవరకొండ మున్సిపాలిటీ కో–ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన సభ్యులందరికి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజా సేవలో మీ అనుభవం, నిబద్ధత దేవరకొండ పట్టణ అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని ఆకాంక్షించారు.

వకొండమున్సిపాలిటీలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, మౌలిక వసతుల కల్పన, స్వచ్ఛత, పారదర్శక పాలన కోసం మీరు చిత్తశుద్ధితో కృషి చేస్తారని నమ్ముతున్నాను. దేవరకొండ అభివృద్ధి పథంలో మీరు ముందుకు సాగేందుకు నా సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది. మనందరం ఐక్యతతో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం.మీ భవిష్యత్ కార్యక్రమాలు విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, మున్సిపల్ ఛైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# కోఆప్షన్ సభ్యురాలుగా ఎన్నికైన నేతాల భాగ్యలక్ష్మి శ్రీనివాస్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ నేతల భాగ్యలక్ష్మి శ్రీనివాస్ బీసీ జనరల్ మహిళా కేటగిరిలో కోఆప్షన్ సభ్యురాలుగా దరఖాస్తు చేసుకోగా, మంగళవారం స్థానిక మునిసిపల్ కార్యాలయంలో కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక జరగగా జనరల్ మహిళ బీసీ విభాగంలో మాజీ కౌన్సిలర్ గా పనిచేసిన అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని ఆమెకు అవకాశం ఇవ్వగా ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిందని మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కు మున్సిపల్ చైర్ పర్సన్ కు వైస్ చైర్పర్సన్ కు కౌన్సిలర్ కు కృతజ్ఞతలు తెలియజేసినట్లు తెలిపారు.



# యూనియన్ సభ్యత్వంలో సూర్యాపేట జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలపాలి

## దేశంలోనే అతిపెద్ద యూనియన్ టి యు డబ్ల్యూ జే ఐజేయు

## టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు చలసాని శ్రీనివాసరావు

**నీలగిరి వార్త, సూర్యాపేట**



దేశంలోనే అతిపెద్ద యూనియన్ అయిన టియూడబ్ల్యూజే (ఐజేయు) సభ్యత్వం సేకరణలో సూర్యాపేట జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలపాలని టి యు డబ్ల్యూ జే (ఐజేయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు చలసాని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆర్కే టవర్స్ చలసాని శ్రీనివాసరావు కార్యాలయం వద్ద టి యు డబ్ల్యూ జే (ఐజేయు) సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ బంటు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బత్తుల మల్లికార్జున్, రెబ్బ విజయకుమార్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన యూనియన్ సభ్యత్వ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి లాంఛనంగా సభ్యత్వ కార్యక్రమం ప్రారంభించి మాట్లాడారు.

నిరంతరం జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేస్తూ, వారి సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తున్న అతిపెద్ద యూనియన్ టియుడబ్ల్యు జె ఐజెయు అని వివరించారు. టియుడబ్ల్యూ ఐజెయు యూనియన్ కేవలం పత్రికా ప్రకటనలకు పరిమితం కాకుండా జర్నలిస్టుల పక్షం వహించి జర్నలిస్టుల పక్షపాతిగా, జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేస్తూ ప్రభుత్వానికి జర్నలిస్టులకు మధ్య వారధిగా ఉంటూ జర్నలిస్టులకు అండగా నిలుస్తున్న అసలైన యూనియన్ అని అన్నారు. ప్రెస్ అకాడమి చైర్మన్ గా యూనియన్ సలహాదారులు శ్రీనివాస్ రెడ్డిని మరొకసారి కొనసాగించడం పట్ల ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మన యూనియన్ కు ప్రాధాన్యత ఇస్తున్నారని, యూనియన్ నాయకుల నుండి సలహాలు సూచనలు తీసుకుంటున్నారని అన్నారు. జర్నలిస్టులకు ఇండ్లు, ఇంటి స్థలాల విషయంలో జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కూడ కలిసి మాట్లాడడం జరిగిందని అన్నారు. సూర్యాపేట జిల్లాలో యూనియన్ ను బలోపేతం చేయడంపై దృష్టి సారించాలని ఆయన నాయకులకు సూచించారు. జిల్లా ఎన్నికలు త్వరలో నిర్వహిస్తామని చెప్పారు. ఈసారి జిల్లా అక్రిడిటేషన్ కమిటీలో టీయూడబ్ల్యూజే ఐజెయు కు చెందినవారు ఎక్కువగా ఉన్నారని వెల్లడించారు. అర్హతకలిగిన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు వచ్చే విధంగా కృషి చేస్తామని చెప్పారు. ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూనే దరఖాస్తు చేసుకున్న వారికి అక్రిడిటేషన్లు లు వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా సోమవారం గుండెపోటుతో మరణించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పబ్లిక్ రిలేషన్ అధికారి మారబోయిన మధుసూదన్ మృతిపట్ల విలేకరులు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. పెద్ద ఎత్తున జర్నలిస్టు పాల్గొని యూనియన్ సభ్యత్వం తీసుకున్నారు.

ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ బంటు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అద్యక్ష కార్యదర్శులు బత్తుల మల్లికార్జున్, రెబ్బ విజయ్, సుంకర బోయిన వెంకటయ్య, తల్లాడ చందన్, వల్లపట్ల రవి, ఏబీఎన్ మల్లేష్, దేవరశెట్టి వేణుమాధవ్, గుడిపూడి రామకృష్ణ, కొండ్లె కృష్ణయ్య, ఉయ్యాల నర్సయ్య, బిగ్ టీవీ రామకృష్ణ, రషీద్, తండు వెంకటేష్, కంచర్ల సురేందర్, రణబోతు శ్రీనివాస్ రెడ్డి, మల్లారెడ్డి, సాక్షి వేణు, నాగరాజు, మర్రెడ్డి, జహీర్, అహ్మద్ పాషా, యోయో టివి శంకర్, రవి యాదవ్, మేడిగ శ్రీనివాస్, జనార్ధన్, సాయి, జనార్ధన్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# గోగువారిగూడెంలో కిశోర బాలికల అవగాహన సదస్సు

## పాల్గొన్న సర్పంచ్ కొండా అరుణ, అంగన్వాడి టీచర్స్

**నీలగిరి వార్త/ ఏప్రిల్ 28/ నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్**

నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం గోగువారిగూడెంలో కిషోర బాలిక స్నేహ సంఘాల అవగాహన సదస్సుఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మహిళా శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సదస్సులో గ్రామ సర్పంచ్ కొండ అరుణ ముఖ్య అతిథిగా పాల్గొని బాలికలను ఉద్దేశించి మాట్లాడారు బాలికలవిద్యను ప్రాధాన్యంగా తీసుకొని నిర్వహించుకోవాలని సమాజంలో ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. గ్రామంలో బాలిక అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. సదస్సులో అంగన్వాడి టీచర్స్ బాలికల ఆరోగ్యం, పోషణ,విద్యా, ఇంకా అంశాలపై అవగాహన కల్పించారు బాల్యవివాహాలనిర్వహణ శుభ్రత, హైజిన్ పైప్రత్యేకంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ బందనకంటి ఝాన్సీ రాణి, జంగమల్లీశ్వరి, వి బి కే యశోద, ఆయాలు కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు



# ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శ్రమదానం

**దేవరకొండ నీలగిరి వార్త**

పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారించి కళాశాల ఆవరణం పరిశుభ్రంగా ఉంచుకోవాలని దేవరకొండ తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి అన్నారు.మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ దేవరకొండలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రామావత్ రవి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక దేవరకొండ తహసిల్దార్ ఎం . మధుసూదన్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక , సేవా దృక్పథాన్ని అలవర్చుకొని ముందుకు సాగాలన్నారు . కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామావత్ రవి మాట్లాడుతూ విద్యార్థులు కళాశాల సిబ్బంది స్వచ్ఛందంగా శ్రమదాన కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఐ నిఖిల్ కుమార్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి కోటయ్య కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ సి.లింగమయ్య సి.ఓ.ఈ జి లింగారెడ్డి తదితర కళాశాల సిబ్బంది పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# కోదండ రాముని 8వ వార్షికోత్సవ వేడుకలు.

**నడిగూడెం ప్రతినిధి నీలగిరి వార్త : ఏప్రిల్ 28**

నడిగూడెం:–మండల కేంద్రంలోని శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో మంగళవారం 8వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామివారి మూల విరాట్ లకు పంచామృతాలు, పలరసాలతో ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. కలశాలను గుడి చుట్టూ ప్రదర్శన నిర్వహించి కలశ స్థాపన చేశారు. దేవాలయ పూజారి ఎస్వి వరదాచార్యులు సీత సమేత కోదండ రామలక్ష్మణులకు ప్రత్యేక అలంకరణ పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఇటీవల దత్త పీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన భగవద్గీత కంఠస్థ పోటీల్లో బంగారు పతకాలు సాధించిన బొడ్ల మాధవి, వందన, శృతి లను శ్రీ కోదండరామ స్వామి దేవస్థానం కమిటీ తరపున ప్రత్యేకంగా సత్కరించారు. అధ్యక్ష కార్యదర్శులు వెంకటరత్నం కొండా వెంకట సత్యనారాయణ గుప్తా వందనపు సూర్యప్రకాశరావు వందల మోహన్ రావు,వందన దయాకర్, ఎస్ ఎన్ మూర్తి, మహేష్, అప్పారావు, మోహన్ దయాకర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

# నాటు సారా పట్టివేత

**దేవరకొండ నీలగిరి వార్త**

నల్గొండ జిల్లా ప్రొహిబిషన్ ఒ ఎక్సైజ్ అధికారి ఆదేశాల మేరకు, మంగళవారం హైదరాబాద్ ఎస్ టి ఎఫ్ నల్గొండ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలతో కలిసి కొండమల్లేపల్లి మండల పరిధిలోని ఆంబోతు తండా, మేగ్యా తండా , పన్నీ తండా గ్రామాల్లో దాడులు నిర్వహించినట్లు దేవరకొండ ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ తనిఖీల్లో అక్రమంగా నాటుసారా ఐడిఎల్ విక్రయిస్తున్న మరియు నిల్వ ఉంచిన కేసులను గుర్తించాము. గుర్తించినట్లు తెలిపారు.

స్వాధీనం చేసుకున్న వివరాలు

నమోదైన కేసులు 05

అరెస్ట్ అయిన వ్యక్తులు 02

స్వాధీనం చేసుకున్న నాటుసారా 10 లీటర్లు

ధ్వంసం చేసిన బెల్లం ఊట ఎఫ్ జె ధ్వంసం లిలిఎఫ్ జె వాష్ 600 లీటర్లు







# కిశోర బాలికల అవగాహన సదస్సు

చందంపేట దేవరకొండ నీలగిరి వార్త

చందంపేట మండలం లో కిషోర బాలికల అవగాహనా పై ఐసిడిఎస్ ఎస్ సి ఆర్ పి ఆధ్వర్యం లో సంయుక్తంగా కార్యక్రమాన్ని నిర్వహించినారు,ఈ కార్యక్రమమునకు కిషోర బాలికల తల్లీ దండ్రులను ఆహ్వానించి అవగాహన సమావేశం ఏర్పాటు చేయనైనది ఆరోగ్యం వ్యక్తి గత పరిశుభ్రత సమత్తుల ఆహారం పీరియడ్ సమయం లో పరిశుభ్రత పాటించటం భద్రత పై మరియు కిషోర బాలికల సంఘాల అవసరం గురించే వారికీ వివరించటం జరిగింది..ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం జయప్రసాద్, ఐసిడిఎస్ సూపర్వైజర్ సత్యకుమారి, సీసీ లు, ఎన్.హెచ్. సి యాక్టివిస్ట్ కె.సుజాత, సిఆర్పి ఎస్ ఎస్ జి మహిళలు పాల్గొన్నారు..




# మర్రిచెట్టు తండాలో బేటి బచావో బేటి పడావో

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మండలంలోని మర్రిచెట్టు తండా గ్రామపంచాయతీలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం సర్పంచ్ నేనావత్ గీత జై లాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నేనావత్ గీత జై లాల్ మాట్లాడుతూ బాలికల విద్య ప్రాముఖ్యతపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. బాలికల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యను అందించాలని తెలిపారు. బాలికలు పాఠశాలలో విద్యను అభ్యసించే విధంగా తల్లిదండ్రులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేనావత్ గీత జైలాల్, సెక్రటరీ కీర్తి, అంగన్వాడీ టీచర్ కమల, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల పట్ల ప్రభుత్వం తీరు దారుణం

## ఉద్యోగులు, పెన్షనర్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి..

## విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య..

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 28

మునగాల:రాష్ట్రంలోని ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు అత్యంత దారుణంగా ఉందని తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం అసోసియేట్ అధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం కోదాడ పట్టణం పెన్షనర్స్ భవనంలో కోదాడ యూనిట్ అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన ఏప్రిల్ నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల జన్మదిన వేడుకలను సామూహికంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సుదీర్ఘకాలం ప్రభుత్వానికి సేవలు అందించి విశ్రాంతి తీసుకుంటున్న వారిని ఇబ్బందులకు గురిచేయడం తగదన్నారు. గత 20 ఏళ్ల క్రితం పరిస్థితి చూస్తే ఉద్యోగి రిటైర్ కావడానికి నాలుగు రోజుల ముందే రావాల్సిన అన్ని బకాయిలు చేతికి వచ్చేవి కానీ, నేడు రిటైర్ అయ్యి ఏళ్లు గడుస్తున్నా ప్రభుత్వం నుంచి రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలు అందకపోవడం దురదృష్టకరం అని మండిపడ్డారు.?సకాలంలో రిటైర్మెంట్ బకాయిలు అందక ఆర్థిక ఇబ్బందులతో ఎంతోమంది విశ్రాంత ఉద్యోగులు మనోవేదనకు గురవుతున్నారని, ఇది వారి ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్‌లో ఉన్న బకాయిలన్నింటినీ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు, కోదాడ యూనిట్ కార్యదర్శి రఘువర ప్రసాద్,ఆర్థిక కార్యదర్శి తమ్మన బోయిన వీరబాబు, అసోసియేట్ అధ్యక్షులు జానయ్య, గులాం ఎస్దాని, భ్రమరాంబ, బాలేమియా, హాజీ నాయక్, భూపాల్ రెడ్డి, జగన్మోహన్ రావు,తదితరులు పాల్గొన్నారు.



# మునగాల గ్రామంలో ఉపాధిహామీ కూలీలకు"

## "మజ్జిగ ప్యాకెట్లు" అరటి పండ్లు" పంపిణీ చేసిన" కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖఅధ్యక్షులు కొమ్ము ఈధరావు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 28

మునగాల:మండలకేంద్రంలోని జాతీయ గ్రామీణ ఉపాధిహామీ కూలీలకు మంగళవారం మునగాల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖఅధ్యక్షులు కొమ్ము ఈధరావు,మజ్జిగ ప్యాకెట్లు, అరటి పండ్లు పంపిణీ చేశారు, ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో ఎండలు ఎక్కువ ఉన్నందున, ప్రతి ఒక్కరు కూడా వడదెబ్బ తగలకుండా, జాగ్రత్తలు తీసుకుంటూ, ఉదయం పనులకు తొందరగావచ్చి,తొందరగపనులుపూర్తిచేసుకుని ఇంటికి చేరుకోవాలనివారు ఉపాధిహామీ కూలీలకు తెలియజేశారు,ఈకార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణవేణి, ఉపాధి హామీకూలీలు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి ఉత్తమ్‌పై అసత్య ఆరోపణలు చేస్తే సహించం.

## ఒంటెద్దు నరసింహారెడ్డిపై యువజన కాంగ్రెస్ ఆగ్రహం...

## యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ అజీమ్.

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 28

మునగాల:రాష్ట్రనీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పై బీఆర్ఎస్ నాయకుడు ఒంటెద్దు నరసింహారెడ్డి చేసిన విమర్శలను కోదాడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ తీవ్రంగా ఖండించింది. మంగళవారం కోదాడలో నిర్వహించిన సమావేశంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ అజీమ్ మాట్లాడుతూ రాజకీయ ఉనికి కోసమే నరసింహారెడ్డి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే తెలంగాణ భవన్ వేదికగా ఇటువంటి అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. మంత్రిపై చేసిన వ్యాఖ్యలకు నరసింహారెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నడిగూడెం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుండు మహేందర్, మునగాల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తక్కెళ్ళపాటి సాయి, కోదాడ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తోళ్ల ఆనంద్, యువజన కాంగ్రెస్ నాయకులు షేక్ నాగుల్ పాషా, సయ్యద్ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# మంటల నార్పుతున్న సర్పంచ్ : దున్నా

నడిగూడెం ప్రతినిధి నీలగిరివార్త : ఏప్రిల్ 28

నడిగూడెం మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రక్కనగల రాజావారు నిర్మించిన బావి వద్ద చెత్తాచెదారంతో పూడిపోగా అట్టి చెత్తకు అర్ధరాత్రి 12 గంటల సమయంలో ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని మంటలు రావటంతో చుట్టుపక్కల ప్రజలు చూసి సర్పంచ్ కు పోలీస్ వారికి సమాచారం అందించడంతో వెంటనే ఆ ప్రాంతానికి చేరుకొని ప్రజలు, పోలీసులతో కలిసి సర్పంచ్ దున్నా శ్రీనివాస్ మంటలు ఆర్పటంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు.బావి చుట్టుపక్కల నాలుగైదు గడ్డివాములు ఉండటంతో గడ్డివాములకు మంటలు అంటుకుంటే భారీ ప్రమాదాలు జరిగేవేమోనని ప్రజలు ఆందోళన చెందారు. కోదాడ నుండి ఫైర్ ఇంజన్ వచ్చి పూర్తి స్థాయిలో మంటలు ఆర్పటంతో ప్రమాదం తప్పడంతో ప్రజలు ఊపిరి పిలుచుకున్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రతాపరెడ్డి, శ్రీను,గ్రామస్తులు శ్రీనివాస్ రెడ్డి, అనిల్, శ్రీనివాస్,గిల్ క్రిస్ట్, తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధిహామీ చట్ట రక్షణకు ఉద్యమిద్దాం వ్యవసాయకార్మిక సంఘం జిల్లాఅధ్యక్షులు ములకలపల్లి రాములు పిలుపు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 28

కోదాడ:చిలుకూరు: మండల పరిధిలోని బేతోలు దేశవ్యాప్తంగా వామపక్ష ఉద్యమాలు పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీచట్టాన్ని రక్షించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాఅధ్యక్షులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు మంగళవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చిలుకూరు మండల ఏడవ మహాసభ బేతోలు గ్రామంలో రైతు వేదికలో జరిగింది ఈ మహాసభకు ముఖ్య అతిథిగా రాములు హాజరై మాట్లాడుతూ, పేదలకు వరం లాంటి ఈ చట్టాన్ని కేంద్రంలో ఉన్న మోడీ సర్కార్ రద్దుచేసి వి బి జి రాంజీ అనే పేరుతో పథకాన్ని తెచ్చారని ఆయన విమర్శించారు ఈ పథకం పేదలకు వ్యతిరేకమైందని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి చట్టరక్షణకు అందరూ కలిసి పోరాడాలని ఆయన అన్నారు, ఈదేశంలో ఉన్న కార్మికులను రైతులని మోసం చేసి చివరకు వ్యవసాయ కార్మికులను కూడా మోడీ మోసం చేస్తున్నారని ఆయన విమర్శించారు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన జిరాంజీ పథకాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఉపాధి పని ప్రదేశంలో పనిచేస్తున్న కూలీలకు రెండుసార్లు ఫోటో వల్ల తీవ్ర ఇబ్బందులు గురి అవుతున్నారని ఆన్లైన్ ఫోటో పద్ధతిని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు యూపీ వన్ ప్రభుత్వంలో కమ్యూనిస్టులు పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని మోడీ సర్కారు మళ్లీ పునర్దించకుంటే మోడీ గద్దె దిగేంతవరకు పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు,ఈకార్యక్రమంలో వ్యవసాయకార్మిక సంఘం జిల్లాకమిటీసభ్యులు ఆరే రామకృష్ణారెడ్డి,నడిగూడెం మండల కార్యదర్శి సయ్యద్ హుస్సేన్,కొండాపురం గ్రామ సర్పంచ్ కత్తి బాబు,చిలుకూరు మండల అధ్యక్ష,కార్యదర్శులు గట్టు లింగయ్య నారసాని వెంకటేశ్వర్లు,కొండాపురం గ్రామం మాజీఉపసర్పంచ్ లింగం మల్లయ్య,వ్యవసాయకార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు గద్దపాటి నాగమణి,సిఐటియు మండల కన్వీనర్ గద్దపాటి కిరణ్, సుందరయ్య, మాతంగి లింగయ్య, తదితరులు పాల్గొన్నారు, చిలుకూరు మండలవ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా గట్టు లింగయ్య, నారసాని వెంకటేశ్వర్లు, ఏకగ్రీవంగా ఎన్నికైనారు.




# హాజ్ యాత్ర విజయవంతం కావాలి:

## మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి

నీలగిరి వార్త, సూర్యాపేట

తమ జీవితంలో ఒక్కసారైనా హజ్ యాత్ర చేయాలని ముస్లింలు కోరుకుంటారని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. పవిత్ర మక్కా సందర్శన కోసం సూర్యాపేట నుండి బయలు దేరి వెళుతున్న 40 మంది యాత్రికులకు మున్సిపల్ చైర్ పర్సన్ శుభాకాంక్షలు తెలియజేశారు. హజ్ యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకుని సురక్షితంగా తిరిగి రావాలని అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో స్టార్ట్ బ్లాంకెట్ హాల్ లో హజ్ యాత్రకు వెళ్లే భక్తులకు హజ్ కమిటీ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యాత్రలు మనసుకు ప్రశాంతతను, ఆధ్యాత్మిక శక్తిని అందిస్తాయని ఆమె పేర్కొన్నారు. హజ్ యాత్రలో పాల్గొనే భక్తులు నియమ నిష్ఠలతో, భక్తి శ్రద్ధలతో ముందుకు సాగాలని సూచించారు. యాత్రికులు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, ప్రభుత్వం సూచించిన భద్రతా చర్యలను తప్పనిసరిగా పాటించాలని ఆమె సూచించారు. హజ్ యాత్ర ప్రతి భక్తుడికి మంచి అనుభవాన్ని, ఆధ్యాత్మిక తృప్తిని అందించాలని ఆకాంక్షిస్తూ, సుఖసంతోషాలతో తిరిగి రావాలని కోరుతూ ఆమె శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, కౌన్సిలర్స్ జహీర్, గుణగంటి హేమా సతీష్, తహేర్, హాజ్ కమిటీ జిల్లా అధ్యక్షులు హాఫీజ్ ఖలీల్ సాబ్, సెక్రటరీ అబు బకర్ సిద్ధిక్, మౌలానా సాబ్, జిల్లా హాజ్ కమిటీ సభ్యులు ఇమ్రాన్, ఎండి మజహర్, తదితరులు పాల్గొన్నారు.



# ముస్లిం మైనార్టీ స్మశాన వాటిక ఆక్రమణకు గురైన స్థలాన్ని సర్వే చేసి హద్దులుఏర్పాటు చేయాలని

## తహసిల్దార్ కు,వినతిపత్రం అందజేసిన గ్రామ సర్పంచ్ మండవ వెంకటాద్రి

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 28

మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామానికి చెందిన ముస్లిం మైనార్టీ స్మశానవాటిక స్థలం ఆక్రమణకు గురైనందున అట్టి స్థలాన్ని సర్వేచేసి హద్దులు ఏర్పాటుచేయాలని, గ్రామపంచాయతీ లెటర్ ప్యాడ్ పై గ్రామ సర్పంచ్ మండవ వెంకటాద్రి తహసిల్దార్ వి సరిత,కు వినతి పత్రాన్ని అందజేశారు,ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ మండవ వెంకటాద్రి మాట్లాడుతూ,వేండ్లనాటి ముస్లిం మైనార్టీ స్మశానవాటిక,ను ఆస్థలం పక్కన ఉన్న, రైతులు ఆక్రమణ చేశారని, ముస్లింల స్మశానవాటిక లేక ముస్లింలు ఇబ్బంది పడుతున్నారని, వారిసమస్యను వెంటనే పరిష్కారం చేయాలని, తహసిల్దార్ కు వివరించడం జరిగిందన్నారు,ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మండవ వెంకటాద్రి, మాజీ సర్పంచ్ సిర్ర శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండవ చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీనాయకులు పనస శంకర్, సిపిఎం పార్టీ గ్రామశాఖనాయకులు , అనంతు కోటిలింగం, సురభి శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.



# సేవా దృక్పథంతో పంగా భిక్షపతి ప్రథమ వర్ధంతి నిర్వహణ

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**

నాగారం వాస్తవ్యులు, కీర్తిశేషులు శ్రీ పంగా భిక్షపతి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన కుటుంబ సభ్యులు సామాజిక సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. భిక్షపతి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు శ్రీ పంగా శ్రీహరి రాంపల్లిలోని అనాథ ఆశ్రమాన్ని సందర్శించారు.?ఈ సందర్భంగా ఆశ్రమంలోని చిన్నారులకు మరియు వృద్ధులకు ఆయన స్వయంగా పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ చేశారు.?"మా నాన్నగారి జ్ఞాపకార్థం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం మాకు ఎంతో తృప్తిని ఇస్తుంది. ఆయన చూపిన బాటలో నలుగురికి సహాయపడాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టాం." అని శ్రీహరి ఈ సందర్భంగా తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న కిష్టిగారి రవి, ఎర్ర లింగం తదితరులు పాల్గొన్నారు.





# సేవాదళ్ సమర్థ శిక్షణ శిబిరంలో పాల్గొన్న వి.జగదీశ్వర్ గౌడ్ ,యలమంచి ఉదయ్ కిరణ్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సేవాదళ్ ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు నిర్వహిస్తున్న సమర్థ–శిక్షణ శిబిరం లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు ,మియాపూర్ యువనాయకులు యలమంచి ఉదయ్ కిరణ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వి. జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, సేవాదళ్ అనేది కేవలం ఒక సంస్థ కాదని, క్రమశిక్షణ, సేవా భావం, త్యాగం అనే విలువలపై నిలిచిన శక్తివంతమైన వేదిక అని పేర్కొన్నారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల హక్కుల కోసం పోరాడుతూ, స్వాతంత్ర్య సమరం నుండి సామాజిక న్యాయం వరకు కీలక పాత్ర పోషించిందని తెలిపారు.కాంగ్రెస్ అంటే సేవ... సేవ అంటే ప్రజల గెలుపు. ప్రజల పక్షాన పోరాటమే సేవాదళ్ ధర్మం అని ఆయన పేర్కొన్నారు. యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం, దేశ నిర్మాణంలో వారి భాగస్వామ్యాన్ని బలపరచడం, ప్రతి కార్యకర్తను సేవా దిశగా తీర్చిదిద్దడం ఈ శిక్షణ శిబిరం ప్రధాన ఉద్దేశమని వివరించారు.

ఈ శిబిరం ద్వారా సేవాదళ్ కార్యకర్తలు నాయకత్వ నైపుణ్యాలు, ప్రజా సమస్యలపై అవగాహన, క్రమశిక్షణ, ఐక్యత వంటి విలువలను అలవరుచుకుంటారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తు నాయకులను తీర్చిదిద్దే వేదికగా ఈ శిక్షణ శిబిరం నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు విజయభాస్కర్ రెడ్డి , సౌందర్య రాజన్ , ప్రణీత్,రత్నాచారి,సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# నేడుశ్రీ నాభిశిల (బొడ్రాయి), ధ్వజ స్తంభ ప్రతిష్టాపన

**నాంపల్లి నీలగిరి వార్త ఏప్రిల్ 28:**

మండలంలోని తుమ్మలపల్లి లో శ్రీ శ్రీ శ్రీ నాభిశిల (బొడ్రాయి) మరియు శ్రీ సీతారామ లక్ష్మణ నవగ్రహ ఆంజనేయ స్వామి ధ్వజ స్తంభ ప్రతిష్టాపన మహోత్సవం నేడు అత్యంత వైభవంగా జరుగనున్నది గ్రామంలో ఆధ్యాత్మిక పండుగ వాతావరణం నెలకొంది.

శాస్త్రోక్తంగా ప్రతిష్టా క్రతువులువేకువజాము నుండే వేద పండితులు, అర్చక బృందం ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. గణపతి పూజ, పుణ్యాహవాచనం అనంతరం యజ్ఞశాలలో హోమగుండాల మధ్య శాస్త్రోక్తంగా జపాలు, హోమాలు నిర్వహించారు. గ్రామ దేవతగా కొలిచే నాభిశిల (బొడ్రాయి) కు విశేష అభిషేకాలు నిర్వహించి, నిర్ణయించిన శుభ ముహూర్తంలో ప్రతిష్టా కార్యక్రమాన్ని పూర్తి చేస్తున్నారు.

ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించన్నున ధ్వజ స్తంభానికి నవధాన్యాలు, రత్నన్యాసం చేసి వేద మంత్రాల మధ్య ప్రతిష్ఠించనున్నరు.

నవగ్రహ ఆంజనేయ స్వామి భక్తుల కష్టాలను తీర్చి, గ్రహ దోషాలను హరించే నవగ్రహాలకు మరియు ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక అలంకరణలు, శ్రీ సీతారామ లక్ష్మణ సమేత స్వామి వారి అనుగ్రహం గ్రామ ప్రజలందరిపై ఉండాలని భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నారు.

ఎటు చూసినా గోవింద నామస్మరణలు, ఆంజనేయ స్వామి కీర్తనలతో మారుమోగుతున్నాయి.ప్రతిష్టాపన అనంతరం విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గ్రామ భక్త బృందం వారు అన్ని ఏర్పాట్లు చేశారు.

గురువారం గ్రామ ప్రజలచే బోనాలు జరుపబడును.

# ధాన్యం కొనుగోలు చేయాలని రోడ్డు ఎక్కిన రైతులు

## తరుగు పేరిట మిల్లర్ల వద్ద కోత..

## అధికారులు పట్టించుకోవడంలేదని అన్నదాతల ఆవేదన

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, ఏప్రిల్ 28:**

ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్ముకోవాలంటే తమకు గోస తప్పడం లేదని నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండలం తేరటుపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద మంగళవారం మండలంలోని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్ ఎక్కిన రైతులు నిరసనతో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కుప్పల వద్ద పడిగాపులు కాస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని, లారీల కొరతతో కొనుగోలలో జాప్యం, మిల్లర్ల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో బస్తాకు తరుగు పేరిట 4 నుంచి 5 కిలోల వడ్లను దోచుకుంటున్నారని వారన్నారు. ఎలాంటి తరుగు లేకుండా కొనుగోలు చేయాలన్నారు.,అకాల వర్షాలు వస్తే ధాన్యం తడిసిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పటికప్పుడు ధాన్యాన్ని మిల్లర్లకు తరలించాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న తహశీల్దార్ రాములు అక్కడికి చేరుకుని ధర్నా చేస్తున్న రైతులతో మాట్లాడి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు. కొనుగోలులో ఏమాత్రం జాప్యం జరిగినా రైతుల అంతా కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. మాజీ ఎంపిటిసి గొరిగే సత్తయ్య, ఉప సర్పంచ్ బొట్ట శివ,మాజీ సర్పంచ్ మలిగే శ్రీశైలం, కట్ట యాదగిరి,కట్ట స్వామి,బండారు రాములు, కట్ట వెంకన్న, చలమల్ల బుచ్చిరెడ్డి, గిరి సత్తయ్య, దెందే యాదయ్య, మలిగే లింగస్వామి, చెరుకుపల్లి వెంకటయ్య, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా శిశుభద్రతపై అవగాహన కార్యక్రమం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా కొనసాగుతున్న 99 రోజుల కార్యక్రమంలో శిశుభద్రత మరియు శిశు రక్షణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం కామారెడ్డి జిల్లాలోనిర్వహించారు.

ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండడం, బాల్య వివాహాల నిర్మూలన, పిన్న వయసులో గర్భధారణల నివారణ, పరారీలో ఉన్న పిల్లల రక్షణ వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. అలాగే శిశు సంరక్షణ సంస్థలోని పిల్లలకు ధృవపత్రాల పంపిణీతో పాటు ఆడపిల్లలకు సైకిళ్లు అందజేశారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ,పిల్లల భద్రత మరియు భవిష్యత్తు పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. మాదక ద్రవ్యాల ప్రభావం పిల్లల జీవితాలను నాశనం చేస్తుందని, వాటి నివారణకు సమాజం మొత్తం ముందుకు రావాలని పిలుపునిచ్చారు.బాల్య వివాహాలు ఇంకా కొన్ని ప్రాంతాల్లో కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తూ, అటువంటి ఘటనలను పూర్తిగా నిర్మూలించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.పిన్న వయసులో గర్భధారణలు బాలికల ఆరోగ్యానికి హానికరమని, విద్యపై దృష్టి పెట్టేలా తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలని అన్నారు.ప్రభుత్వం పిల్లల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తోందని, ప్రతి అర్హుడికి అవి చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ, పిల్లల రక్షణలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో పనిచేస్తోందని తెలిపారు. సమాజంలో మార్పు రావాలంటే ప్రతి కుటుంబం బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని అన్నారు.మాదక ద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు అవగాహన కార్యక్రమాలు మరింత విస్తరించాలని సూచించారు.బాల్య వివాహాలు, పిన్న వయసులో గర్భధారణలను అరికట్టేందుకు కఠిన చట్టాలు అమలు చేస్తున్నామని, వాటిపై ప్రజలకు అవగాహన కల్పించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు.శిశు సంరక్షణ సంస్థల్లో ఉన్న పిల్లలకు అన్ని సౌకర్యాలు కల్పించి, వారు సమాజంలో మంచి స్థాయికి ఎదగడానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో అనిత రామచంద్రన్ ఉమెన్స్ వెల్ఫేర్ సెక్రెటరీ, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అడిషనల్ కలెక్టర్,విక్టర్,మధుమోహన్, మున్సిపల్ ఛైర్ పర్సన్,ఇప్ప ఉమా శ్రీనివాస్ , గ్రంధాలయ చైర్మన్, మద్దిచంద్ర కాంత్,అధికారులు, శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.









# చదువు మన జీవితాన్నే మార్చేస్తుంది:

## ఖయిల్ అయిన విద్యార్థులు నిరుత్సాహపడకూడదు

## గంజి రాఘవేంద్ర

**గట్టుపల్,, నీలగిరి వార్తా ప్రతినిధి, ఏప్రిల్ 28:**

చదువు మన జీవితాన్ని మార్చగల శక్తిని ఇస్తుందని ప్రేరణాత్మకవక్త గంజి రాఘవేంద్ర అన్నారు. మంగళవారం గట్టుపల్ మండలం వెల్మకన్నె గ్రామంలో దుర్గామాత ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో విద్యార్థుల భవిష్యత్ కోసం ఏర్పాటు చేసిన ప్రేరణాత్మక కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు.

?అలాగే చదువులో ఫెయిల్ అయిన విద్యార్థులు కూడా నిరుత్సాహపడకుండా తమ లక్ష్యాలను ఎలా చేరుకోవాలో ఎంతో స్పష్టంగా వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ గంగనబోయిన మహేష్, కర్నాటి రాము, కంపె శ్రీశైలం, భీమనపల్లి శంకర్ మరియు దుర్గామాత ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# నాగలింగేశ్వర స్వామి ఆలయ 8వ వార్షికోత్సవ వేడుకలలో పాల్గొన్న ప్రముఖులు..

**కూకట్ పల్లి నీలగిరి వార్త..**

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని దత్తాత్రేయ కాలనీ లో గల శ్రీ శ్రీ శ్రీ నాగలింగేశ్వర స్వామి దేవస్థానము 8వ (అష్టమ) వార్షికోత్సవం కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్ , నార్నె శ్రీనివాసరావు , ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి ముఖ్యఅతిథిగా ప్రత్యేక పూజల కార్యక్రమంలో పాల్గొన్న పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ ,కార్పొరేటర్లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ,భక్తులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# కల్వచర్ల ఐకెపి హమాలీలకు వేసవి ఆరోగ్య రక్షణ అవగాహన క్యాంపు

## ఉచిత మజ్జిగ, హోమియోపతి చుక్కల మందు పంపిణీ

## సదాశయ ఫౌండేషన్, శ్రీ సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు

**కమాన్ పూర్ న్రీలగిరి వార్త.ఏప్రిల్ 28.**

రామగిరి మండలం కల్వచర్ల పోచమ్మగుడి దగ్గరలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో పనిచేస్తున్న హమాలీలు, రైతుల కోసం సదాశయ ఫౌండేషన్ మరియు శ్రీ సత్యసాయి భజన మండలి సంయుక్త ఆధ్వర్యంలో వేసవి ఆరోగ్య అవగాహన క్యాంపు నిర్వహించారు. పెరుగుతున్న ఎండ తీవ్రత దృష్ట్యా వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. గోదావరిఖని హోమియో వైద్య నిపుణులు డా. గుర్రం రమేష్ బాబు అందించిన వడదెబ్బ నివారణ హోమియోపతి చుక్కల మందును, ఉచిత మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ జాతీయ గౌరవ సలహాదారు, కల్వచర్ల శ్రీ సత్యసాయి భజన మండలి కన్వీనర్ నూక రమేష్ మాట్లాడుతూ – "వీలైనంత వరకు ఎండలో తిరగవద్దు. రోజుకు 3–4 లీటర్ల చల్లటి నీరు తాగాలి. నీడలోనే పని చేయాలి. బయటకు వెళ్లేటప్పుడు తెల్లటి పలుచటి గుడ్డ, టోపీ లేదా గొడుగు వాడాలి. ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే పని చేస్తే వడదెబ్బ ప్రభావం తక్కువగా ఉంటుంది" అని సూచించారు. అంతేకాకుండా తీవ్రమైన తలనొప్పి, వాంతులు, కళ్ళు తిరగడం, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యున్ని సంప్రదించాలని కోరారు. హమాలీ కూలీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపి ఈ కార్యక్రమం చేపట్టిన నిర్వాహకులను స్థానికులు, రైతులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి నిర్వాహకురాలు రొడ్డ పద్మ, సిబ్బంది ఆసం రోజా, మైలగాని కవిత, సత్యసాయి సేవాదళ్ సభ్యులు రావికంటి లక్ష్మీనారాయణ, కొలిపాక సారయ్య, బీస్కుల శ్రీనివాస్, రాపెల్లి పోశాలు, సాదుల కనకయ్య, చెల్పూరి గట్టయ్య, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

# ఇసుక ర్యాంపులో అక్రమ డీజిల్ లారీ సీజ్







## అధికారుల తనిఖీల్లో బయటపడ్డ అక్రమ దందా

## 29 వేల లీటర్ల డీజిల్ ట్యాంకర్ లారీ ట్రాక్టర్ సీజ్

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు: కొవ్వూరు మండలం కుమార దేవం ఇసుక ర్యాంప్ లో 29 వేల లీటర్ల అక్రమ డీజిల్ లారీ ని ట్రాక్టర్ ను సీజ్ చేసిన అధికారులు ఇండస్ట్రియల్ సాల్వెంట్ ఆయిల్ పేరుతో డీజిల్‌ను అక్రమంగా రవాణా చేస్తున్న ముఠా గుట్టును కొవ్వూరు రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులు రట్టు చేశారు. తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లా చిట్యాల ఇండస్ట్రియల్ ఏరియా నార్కెట్ పల్లి మండలం విశ్వేశ్వర ఆయిల్ అండ్ లూబ్రికెంట్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి కాకినాడ జిల్లా సామర్లకోట గోల్డెన్ పెట్రో కెమికల్స్ కు ఇండస్ట్రియల్ సాల్వెంట్ ఆయిల్ (రా) పేరుతో ఉన్న బిల్లు కలిగిన ఏపి 39 టిజె 6039 నెంబర్ గల ఆయిల్ ట్యాంకర్ లారీ నుండి కొవ్వూరు మండలం కుమారదేవం ఇసుక ర్యాంపులో ఏపీ 49 ఏటి 4694 ట్రాక్టర్ పై డబ్బాలలోకి నింపుతుండగా అధికారులు దాడులు చేసి పట్టుకున్నారు. ...?కాగితాల్లో ఒకటి.. ట్యాంకర్ లో మరొకటా!?తెలంగాణలోని చిట్యాల ఇండస్ట్రియల్ ఏరియా నుంచి సామర్లకోట కు వెళ్తున్న ఈ లారీ లో ఈ నెల 27 న తీసి ఉన్న బిల్లులను పరిశీలించిన అధికారులకు విస్తుపోయే నిజాలు తెలిశాయి. బిల్లుల్లో 'ఇండస్ట్రియల్ సాల్వెంట్ ఆయిల్' అని పేర్కొన్నప్పటికీ, లోపల ఉన్నది మాత్రం డీజిల్ అని ప్రాథమిక తనిఖీల్లో తేలింది. అనుమతులు లేని చోట అక్రమంగా విక్రయించడం కోసమే ఈ విధమైన తప్పుడు బిల్లుల మాయా జాలానికి పాల్పడినట్లు అధికారులు భావిస్తున్నారు. ?ర్యాంపులో పట్టుబడ్డ తీరు?నిజానికి ఈ లోడు సామర్లకోట వెళ్లాల్సి ఉండగా, గుట్టుచప్పుడు కాకుండా కుమారదేవం ఇసుక ర్యాంపు వద్ద ఆపి, ట్రాక్టర్ల లోని డబ్బాల్లోకి డీజిల్‌ను నింపుతుండగా అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అధికారుల రాకను గమనించిన నిందితులు, వెంటనే ఈ నెల 28 న తయారైన తప్పుడు బిల్లులు సృష్టించే ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోయింది....?ట్యాంకర్ ను సీజ్ చేసిన అధికారులు12 లక్షల 66 వేల 140 రూపాయల విలువ ఉన్న ?29 వేల లీటర్ల డీజిల్, ట్యాంకర్ లారీ మరియు ట్రాక్టర్ ను అధికారులు సీజ్ చేసి, కేసు నమోదు చేశారు. డీజిల్ ?తెలంగాణ నుంచి వచ్చిందా లేక ఆంధ్రా నుంచే అక్రమ రవాణా జరుగుతుందా అనేది తేలాల్సి ఉంది. ఆంధ్రాకు ఈ స్థాయిలో అక్రమ రవాణా వెనుక ఎవరెవరు ఉన్నారనే దానిపై అధికారులు ఆరా తీస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ పౌర సరఫరా శాఖ అధికారి నాగాంజనేయులు మాట్లాడుతూ పారిశ్రామిక అవసరాల కోసం వాడే ఆయిల్ పేరుతో డీజిల్ దందా సాగించడం పై ఉన్నతాధికారులకు నివేదిక పంపనున్నట్లు అధికారులు తెలిపారు. ట్యాంకర్ నుంచి శాంపిల్ సేకరించమని, అది డీజిల్ లేక సాల్వెంట్ ఆయిల్ నిర్ధారంకోసం ల్యాబ్ కు పంపుతామన్నారు. అదేవిధంగా కేసును జేసీ దృష్టికి తీసుకెళతామని, ఉన్నతాధికారులు ఆదేశాలతో తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. దాడుల్లో కొవ్వూరు తహసిల్దార్ ఎం దుర్గాప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ ఎం సునీత, రూరల్ పోలీసులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ వేసవి శిక్షణ తరగతులు ప్రారంభం

కొవ్వు నీలగిరి వార్తా ప్రతినిధి

తాళ్లపూడి శాఖా గ్రంథాలయం లో వేసవి శిక్షణ శిబిరము కార్యక్రమాన్ని మంగళవారం ఉదయం గ్రంథాలయ గౌరవ అధ్యక్షులు, రిటైర్డ్ ఎం.ఈ.ఓ సి.హెచ్.ఆంజ నేయులు ప్రారం భించారు. ముందుగా గ్రంథాలయం ఆవరణ లో ఉన్నటువంటి శ్రీ సరస్వతి మాత విగ్రహానికి పూలమాలతో అలంకరించి, వేసవి శిక్షణ శిబిరం కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఏ.వి. హనుమంతరావు గారు స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ జిల్లా పరిషత్ హై స్కూల్ తాళ్లపూడి మరియు విద్యార్థులచే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. జూన్ 6 తారీకు వరకు ఈ వేసవి శిక్షణ జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు అందరూ ఉత్సాహంగా గ్రంథాలయానికి వచ్చి కార్యక్రమాలు అన్నిటిలోనూ పాల్గొని ప్రతిరోజు జరిగేటువంటి అంశాలపై అవగాహన కలిగి పుస్తక జ్ఞానం పెంచుకోవాలని, ఈ వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరో ఉపాధ్యాయుడు ఏ.వీ. హనుమంతరావు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అందరూ కూడా క్రమంగా హాజరు కావాలని, గ్రంథాలయ సందర్శన ఒక అలవాటుగా చేసుకోవాలని అన్నారు. గ్రంథాలయ అధికారి ఏ.నరేష్ మాట్లాడుతూ కార్యక్రమం విజయవంతం కావటానికి ప్రజలు, అధికారులు సహాయ సహకారాలు అందించాలని, విద్యార్థులకు ఆటల పోటీలు, వ్యాసరచన పోటీలు మరియు చిత్రలేఖనం అనేక అంశాలపై కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానోత్సవం జరుగుతుందని, బుధవారం నుండి జరగబోయే యోగా కార్యక్రమశీ గురించి వివరించారు.



# పెట్రోల డీజిల్ సరఫరా సాధారణం పుకార్లు నమ్మొద్దు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి అవసరాలకు సరిపడా మాత్రమే డీజిల్ తీసుకువెళ్లాలని తాళ్లపూడి తహశీల్దార్ లక్ష్మీ లావణ్య పేర్కొన్నారు. గత నాలుగు రోజులుగా తాళ్లపూడి మండలం లో డీజిల్, పెట్రోల్ కోసం కొరత కొనసాగిన నేపథ్యం లో మంగళవారం నాటికి ప్రతి బంక్ లోను డీజిల్ పెట్రోలి లభించే పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యం లోనే తాళ్లపూడి మండలం లోని దాదాపు అన్ని పెట్రోల్ బంక్ ల్లోను పెట్రోల్, డీజిల్ కూడా సరఫరా జరుగుతోందని డీజిల్ ఊరించి ఆందోళన పడవద్దని తహసిల్దార్ తెలిపోయారు. కాగా పెట్రోల్ బంక్ ల వద్ద ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోలీస్ కూడా అప్రమత్తమై ప్రతి బంక్ వద్ద పోలీస్ పర్యవేక్షణ కొన సాగించారు. మంగళవారం సాయంత్రానికి బంక్ ల వద్ద సాధారణ పరిస్థితి కనబడింది.




# పెట్రోల్ బంకులలో కలెక్టర్ ఎస్పీ తనిఖీలు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు : పెట్రోల్, డీజిల్ సరఫరా పూర్తిగా సాధారణంగా కొనసాగుతోందని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. క్షేత్ర స్థాయిలో సరఫరా వ్యవస్థను స్వయంగా పరిశీలించి, ఎక్కడా ఇంధన కొరత లేదని స్పష్టం చేశారు.మంగళవారం కొవ్వూరు పట్టణంలోని ఇండియన్ ఆయిల్ కంపెనీకి చెందిన పెట్రోల్ బంక్‌లో జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్, సహాయ కలెక్టర్ క్షితిజ్ ఆదిత్య శర్మలతో కలిసి కలెక్టర్ తనిఖీలు నిర్వహించారు. డిమాండ్ పెరిగిన నేపథ్యంలో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలకు అదనపు సరఫరాలు అందించాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు ఆమె వెల్లడించారు.కొన్ని ప్రాంతాల్లో కనిపిస్తున్న రద్దీకి ప్రధాన కారణం భయాందోళనలతో అవసరానికి మించి కొనుగోళ్లు చేయడమేనని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా రైతులు, వరి కోత యంత్రాలు మరియు వ్యవసాయ అవసరాలకు డీజిల్ సరఫరాకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు, అందుకు అనుసరించి కూపన్లు జారీ చేయడం జరిగిందనీ తెలిపారు. ప్రజలు పుకార్లను నమ్మవద్దని, అవసరానికి మించి ఇంధనం కొనుగోలు చేయకుండా సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా గత కొన్ని రోజులుగా ఏర్పడిన తాత్కాలిక రద్దీ, సరఫరా పరిస్థితులు, డిమాండ్ ఆధారంగా జరుగుతున్న పంపిణీపై బంక్ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. డీజిల్ సరఫరాలో తాత్కాలిక డ్రై అవుట్ పరిస్థితి ఉన్నప్పటికీ, త్వరలోనే అదనపు సరఫరా అందుబాటులోకి వస్తుందని నిర్వాహకులు తెలిపారు. ప్రస్తుతం పరిస్థితి సాధారణ స్థితికి చేరుకుంటోందని అధికారులు పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ మాట్లాడుతూ, ఇంధన సరఫరా విషయంలో ఎటువంటి అపోహలు అవసరం లేదని తెలిపారు. ప్రజలు శాంతంగా ఉండి, అవసరానికి తగ్గట్టే ఇంధనం వినియోగించుకోవాలని సూచించారు. పుకార్ల వల్ల అనవసర రద్దీ ఏర్పడకుండా పోలీసు శాఖ తరపున కూడా పర్యవేక్షణ కొనసాగుతోందని తెలిపారు.జాయింట్ కలెక్టర్ ప్రత్యక్ష పర్యవేక్షణలో తహసీల్దార్లు, పౌర సరఫరాల శాఖ అధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు.రైనా సమస్యలు ఎదుర్కొంటే జిల్లా హెల్ప్‌లైన్ నెంబర్ 8074661259ను సంప్రదించాలని, రాష్ట్ర స్థాయిలో 1967 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కూడా ఫిర్యాదులు నమోదు చేయవచ్చని తెలిపారు. 24ఐ7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్, సహాయ కలెక్టర్ క్షితిజ్ ఆదిత్య శర్మ, డీఎస్పీ దేవకుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కామారెడ్డిలో భక్తిశ్రద్ధలతో ఘనంగా 'ఆరోగ్య పూజ' మరియు 'అన్నప్రసాద వితరణ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి: శ్రీ సర్వదేవ పరంజ్యోతి భగవతి ఆలయంలో నేడు అత్యంత భక్తిశ్రద్ధలతో పవిత్రమైన 'ఆరోగ్య పూజ' కార్యక్రమం నిర్వహించబడింది. సమస్త మానవాళి ఆరోగ్యం, ఆయురారోగ్యాలు మరియు ఐశ్వర్యాల కోసం అమ్మ భగవాన్ వారి దివ్య ఆశీస్సులతో ఈ పూజా కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా చేపట్టారు.ఈ పుణ్య కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. సుమారు 300 మందికి పైగా భక్తులు ఈ పూజలో పాల్గొని, భక్తి పారవశ్యంతో అమ్మ భగవాన్ వారి కృపకు పాత్రులయ్యారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులందరికీ రుచికరమైన అన్నప్రసాద వితరణ ఘనంగా జరిగింది.కార్యక్రమంలో ఎర్రం విజయ్ కుమార్ సేవా తత్పరతఈ పవిత్ర కార్యం విజయవంతంగా సాగడంలో ఎర్రం విజయ్ కుమార్ కీలక పాత్ర పోషించారు. నిస్వార్థ సేవా భావంతో, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, అన్నప్రసాద వితరణ ప్రక్రియను ఆయన పర్యవేక్షించిన తీరు ఎంతో అభినందనీయం. అమ్మ భగవాన్ వారి మార్గదర్శకత్వంలో, ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ, సమాజ శ్రేయస్సు కోసం విజయ్ కుమార్ చేస్తున్న కృషి అభినందనీయం.పూజలో పాల్గొన్న భక్తులందరికీ మరియు వారి కుటుంబ సభ్యులందరికీ శ్రీ పరంజ్యోతి అమ్మ భగవాన్ వారి దివ్య ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తున్నాము.







# మొహమ్మద్ ఘూజీకి తెలంగాణ విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యునిగా నియామకం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కి మరియు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షట్కర్ కి కృతజ్ఞతలు తెలిపిన మహమ్మద్ ఘూజీ. తెలంగాణ విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యునిగా నియమితులైన మొహమ్మద్ ఘూజీ,ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షట్కర్ ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.నపై విశ్వాసం ఉంచి ఈ కీలక బాధ్యతను అప్పగించేందుకు సహకరించిన షబ్బీర్ అలీ మంత్రి సీతక్క ఎంపీ సురేష్ షట్కర్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ అవకాశం తనకు గొప్ప బాధ్యతగా భావిస్తూ, విశ్వవిద్యాలయ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని పేర్కొన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క ఘూజీని అభినందిస్తూ, ఆయనకు ఆశీస్సులు అందించారు. తెలంగాణ విశ్వవిద్యాలయాన్ని జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తీసుకురావడంతో పాటు విద్యా వ్యవస్థను పటిష్టం చేసే దిశగా పనిచేయాలని మార్గనిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు మల్లికార్జున్, మరియు ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఐరేణి సందీప్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గంప ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





## అంబేద్కర్ స్టడీ సర్కిల్లో భద్రత, సిబ్బంది లేరు

### క్యాదాసి ప్రభాకర్ జిల్లా అధ్యక్షులు టి ఏ వై ఎస్

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణంలోని అంబేద్కర్ స్టడీ సర్కిల్ అనేది మంది విద్యార్థులు, ఉద్యోగార్థులు, పాఠకులు మరియు సామాజిక చైతన్యవంతులు వినియోగిస్తున్న ఒక ముఖ్యమైన విద్యా కేంద్రంగా నిలిచింది. ప్రతిరోజూ వందలాది మంది ఇక్కడికి వచ్చి తమ చదువులను కొనసాగిస్తూ, పోటీ పరీక్షలకు సిద్ధమవుతూ, జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకుంటున్నారు.

ఇంత ప్రాధాన్యత కలిగిన కేంద్రంలో పూర్తి స్థాయి సిబ్బంది లేకపోవడం మరియు తగిన సౌకర్యాలు అందుబాటులో లేకపోవడం వల్ల వినియోగదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సరైన పర్యవేక్షణ లేకపోవడం, నిర్వహణలో లోపాలు, శుభ్రత సమస్యలు, భద్రతా లోపాలు వంటి అంశాలు విద్యార్థుల అభ్యాస వాతావరణంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి.నేపథ్యంలో అంబేద్కర్ స్టడీ సర్కిల్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు మరియు విద్యార్థులకు అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు తక్షణమే పూర్తి స్థాయి సిబ్బంది నియామకం , అన్ని అవసరమైన సౌకర్యాల ఏర్పాటు చేయడం అత్యవసరంగా మారింది.సహాయక సిబ్బంది ,అటెండర్లు, శుభ్రత కార్మికులు, భద్రతా సిబ్బంది,కంప్యూటర్ ఆపరేటర్లు , టెక్నికల్ సిబ్బంది,పర్యవేక్షణ సూపర్వైజర్, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్‌డిజిటల్ లైబ్రరీ / కంప్యూటర్ సెంటర్ తాగునీటి సౌకర్యం,శుభ్రమైన మరుగుదొడ్లు, లైటింగ్, ఫ్యాన్లు, గాలి ప్రశాంతమైన ,క్రమబద్ధమైన చదువు వాతావరణంసీసీ కెమెరాలు భద్రతా చర్యలు తీసుకోవాలి.

## చెక్కపల్లిలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బాలల భద్రత డ్రగ్స్ రహిత వారోత్సవాలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

### ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సరిత

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని చెక్కపల్లిలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బాలల భద్రత డ్రగ్స్ రహిత వారోత్సవాలు భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కిశోర బాలికలకు అవగాహన కల్పించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ సరిత సర్పంచ్ ఆర్టిక లక్ష్మి ఉపసర్పంచ్ కాదాసు అనీలు పంచాయతీ సెక్రెటరీ చందన వార్డ్ మెంబర్స్ సరిత మంజుల అంగన్వాడీ టీచర్స్ పద్మ అంజలి ఆయమ్మ కనకవ్వ కిశోర బాలబాలికలు మరియు తల్లులు గర్భవతులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు



## ఆటో రిక్షాల్లో అధిక ప్రయాణికులపై కఠిన చర్యలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆటో రిక్షాల్లో అధిక సంఖ్యలో ప్రయాణికులను ఎక్కించుకునే వాహనాలపై రవాణా శాఖ అధికారులు కఠిన చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారులు రఫీ, మధుకర్ (సహాయక మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు) ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో అధిక ప్రయాణికులతో నడుస్తున్న పలు ఆటో రిక్షాలను గుర్తించి స్వాధీనం (సీజ్) చేసారు.అధికారులు మాట్లాడుతూ, ఆటో రిక్షా వాహనదారులు తప్పనిసరిగా చట్టబద్ధమైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, నిర్దేశిత పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకూడదని సూచించారు. అలాగే రహదారి భద్రత నియమాలను కచ్చితంగా పాటించాలని, ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని హెచ్చరించారు. ఈ తరహా తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.





# వేములవాడ భీమేశ్వర స్వామి ఆలయంలో కమిషనర్ ప్రత్యేక పూజలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఆలయ అభివృద్ధి, గోశాల ఏర్పాట్లపై సమగ్ర పరిశీలన రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన వెంట ఎండోమెంట్ అడ్వైజర్ శ్రీ గోవింద హరి క్షేత్ర ఆర్కిటెక్ట్ శ్రీ సూర్యనారాయణ మూర్తి పాల్గొన్నారు.ముందుగా భీమేశ్వర సదన్ అతిథి గృహానికి చేరుకున్న కమిషనర్ కి ఆలయ ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి పూల మొక్కను అందజేసి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం ఆలయానికి చేరుకున్న వెంటనే అర్చకులు, వేద పండితులు స్వస్తివాచకంతో స్వాగతం పలికారు.తదుపరి స్వామివారికి కోడె మొక్కులు చెల్లించుకుని, ఆలయ మండపంలో తీర్థప్రసాదం, ఆశీర్వచనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో శరమాదేవి స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.అనంతరం ఆలయ అభివృద్ధి పనులపై కమిషనర్ ఆరా తీశారు. దేవస్థానంలోని క్యూలైన్లు, శానిటేషన్ ఏర్పాట్లు పరిశీలించి, ఎండాకాలంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేపట్టిన చర్యలను సమీక్షించారు. అలాగే లడ్డూ తయారీ కేంద్రాన్ని పరిశీలించడంతో పాటు ఆలయంలో నిర్వహిస్తున్న ఈ–టికెటింగ్ సేవలను కూడా పరిశీలించారు చేశారు.ఇక గోశాలను సందర్శించిన కమిషనర్ గారు అక్కడి ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. ఎవతీఖ్యస్త్రవ దీఎజూఖం జుశ్రీవ ఖీవవఎ బ్యాగులను పరిశీలించి, అందుబాటులో ఉన్న పశు గ్రాసాన్ని స్వయంగా చేతులతో తీసి కోడెలకు అందించి, అవి తింటున్నాయా లేదా, ఆహార నాణ్యత ఎలా ఉందో ప్రత్యక్షంగా పరిశీలించారు కోడెలకు అందించే ఆహారంలో ఎలాంటి లోపాలు ఉండకూడదని, వాటి సంరక్షణలో నిర్లక్ష్యం చోటు చేసుకోకూడదని అధికారులకు, సిబ్బందికి సూచనలు చేశారు. గోశాలలోని షెడ్లు, ఇతర సౌకర్యాలు మరియు వివిధ ప్రాంతాలను కూడా పరిశీలించారు.అలాగే కోడెల నుంచి వచ్చే పిండాన్ని వినియోగించి బయోగ్యాస్ ఉత్పత్తి జరుగుతుందా లేదా అనే అంశంపై కూడా వివరాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు అర్చకులు, వేద పండితులు పాల్గొన్నారు.









## ఎన్‌టీపీసీ మిలీనియం హాల్‌లో జనగణన శిక్షణ కార్యక్రమం..!!

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 28 :**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలో జనగణన నమోదు ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఎన్‌టీపీసీ మిలీనియం హాల్‌లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో సంబంధిత సిబ్బంది పాల్గొంటున్నారు. జిల్లా మాస్టర్ ట్రైనర్లు జనగణన విధానాలపై సమగ్ర అవగాహన కల్పిస్తూ ప్రాక్టికల్ శిక్షణ అందిస్తున్నారు. మూడు రోజుల పాటు కొనసాగనున్న ఈ శిక్షణలో ఆన్‌లైన్ డేటా నమోదు విధానం, ఫీల్డ్ స్థాయి సమాచారం సేకరణ, గణాంకాల ఖచ్చితత్వం వంటి అంశాలపై అధికారులు వివరాలు అందిస్తున్నారు.ఈ సందర్భంగా అంతర్గాం తహశీల్దార్,ఇన్‌చార్జ్ సెన్సస్ ఆఫీసర్ తూము రవీందర్ పటేల్ మాట్లాడుతూ, జనగణన పరిపాలన సౌలభ్యానికి కీలకమని పేర్కొన్నారు. 2021లో నిర్వహించాల్సిన జనగణన కోవిడ్ కారణంగా వాయిదా పడిందని, ఈ ఏడాది కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని తెలిపారు.మండలంలోని ప్రతి గ్రామంలో జనగణన నిర్వహణకు సంబంధించి ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని, ఒక్క అంతర్గాం మండలంలోనే 50కి పైగా అధికారులు ఈ ప్రక్రియలో పాల్గొని వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నారని వెల్లడించారు. ప్రతి పౌరుడు తప్పనిసరిగా జనగణనలో పాల్గొని తమ వివరాలను అధికారులకు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.





## వేసవి సెలవుల్లో పిల్లల ఈతపై అప్రమత్తంగా ఉండాలని నాగర్ కర్నూల్ ఎస్ఐ గోవర్ధన్ హెచ్చరిక

**నాగర్ కర్నూల్ ప్రతినిధి: నీలగిరి వార్త. ఏప్రిల్ 28**



చెరువులు, కుంటలు, బావుల వద్దకు పిల్లలు వెళ్లే ప్రమాదం ఉందని సూచన నీటి లోతు తెలియక ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందని ఆందోళన ఈత నేర్చుకోవాలనే ఉత్సాహంతో నీటి వనరుల వద్దకు వెళ్తున్న విద్యార్థులు, యువకులు పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారు అనే విషయంపై తల్లిదండ్రులు నిఘా ఉంచాలని సూచన చిన్న పిల్లలను ఒంటరిగా చెరువులు, ప్రాజెక్టుల వద్దకు పంపకూడదని హెచ్చరిక ఈత రాని వారు లోతైన నీటిలోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి నీటిలో ఉండే ప్రమాదాల గురించి పిల్లలకు ముందుగానే అవగాహన కల్పించాలి సరదాగా వెళ్లే ఈత విషాదంగా మారకుండా జాగ్రత్తలు అవసరం

## కామారెడ్డి భరోసా బృందం ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

99 రోజుల ప్రజా పాలన కార్యాచరణ ప్రణాళికలో భాగంగా కామారెడ్డి భరోసా బృందం జిల్లా వ్యాప్తంగా పలు ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమాలు కామారెడ్డి సాంఘిక సంక్షేమ హాస్టల్, పృథ్వీమ్ ఫౌండేషన్ ట్రైనింగ్ నర్స్ సెంటర్, మర్కల్ గ్రామ అంగన్‌వాడీ కేంద్రం మరియు కామారెడ్డి కళాభారతి ప్రాంగణాలలో నిర్వహించబడినవి.ఈ సందర్భంగా భరోసా బృందం విద్యార్థులు, సమాజ ప్రజలు మరియు సిబ్బందికి పలు ముఖ్య అంశాలపై అవగాహన కల్పించింది. ముఖ్యంగా లింగ సమానత్వం, భరోసా కేంద్రం అందించే సేవలు, అవసర సమయంలో షీ టీంలను ఎలా సంప్రదించాలో వివరించారు. అదేవిధంగా అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లు 1098, 121, డయల్ 100, సైబర్ నేరాలకు 1930 వంటి నంబర్ల ప్రాముఖ్యతను తెలియజేశారు.అలాగే గృహ హింస రకాలు, పోక్సో చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం వంటి చట్టాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి వేదికల్లో తెలియని వ్యక్తుల ఫ్రెండ్ రిక్వెస్టులను అంగీకరించకూడదని సూచించారు. సైబర్ బెదిరింపులు, డిజిటల్ నేరాలు, ఫోటో మార్ఫింగ్, మనీ స్వాపింగ్ వంటి మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, అలాంటి ఘటనలు ఎదురైన వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమాల్లో భరోసా కోఆర్డినేటర్ శ్రీమతి కవిత ఆధ్వర్యంలో సుమారు 550 మంది విద్యార్థులు, ప్రజలు మరియు సిబ్బంది సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ప్రజల్లో చైతన్యం పెంపొందించడం, ముఖ్యంగా మహిళలు మరియు పిల్లల భద్రతపై స్పష్టమైన అవగాహన కల్పించడం ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని భరోసా బృందం తెలియజేసింది.




## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు పంటమార్పిడితోనే అధిక దిగుబడులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ లో రైతుల ఆర్థికాభివృద్ధి మరియు భూసార సంరక్షణే లక్ష్యంగా తిప్పాపురం గ్రామంలో మంగళవారం “రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు” కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ, రైతులు ఏళ్ల తరబడి ఒకే రకమైన పంటలను సాగు చేయకుండా, పంటమార్పిడి విధానాన్ని తప్పనిసరిగా పాటించాలని పిలుపునిచ్చారు. దీనివల్ల చీడపీడల ఉధృతి తగ్గడమే కాకుండా భూమిలోని పోషక విలువలు పెరుగుతాయని వివరించారు. వ్యవసాయ విద్యాలయ శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయిలో రైతులకు భూసార పరీక్షల ఆవశ్యకతను తెలియజేశారు. నేల స్వభావాన్ని బట్టి ఎరువులు వాడితే అనవసర ఖర్చులు తగ్గి, దిగుబడులు పెరుగుతాయని సూచించారు. పెరుగుతున్న పెట్టుబడి ఖర్చులను తగ్గించుకోవడానికి సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని, తద్వారా పర్యావరణానికి మేలు జరుగుతుందని పేర్కొన్నారు. రానున్న నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని డ్రిప్ మరియు స్ప్రింక్లర్ వంటి ఆధునిక నీటి సంరక్షణ పద్ధతులను అలవాటు చేసుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం నోడల్ అధికారి డాక్టర్ ఆర్. సాయికుమార్, శాస్త్రవేత్త శ్రీనివాస్ మరియు ఏఈఓ రాజు పాల్గొని రైతుల సందేహాలను నివృత్తి చేశారు. పెద్ద సంఖ్యలో హాజరైన రైతులు శాస్త్రవేత్తల సూచనలపై హర్షం వ్యక్తం చేశారు.



# టీపీటీఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సును విజయవంతం చేయండి.

**టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళరావు.**

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం..**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 30వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించు రాష్ట్ర విద్యా సదస్సుకు జిల్లాలోనీ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో కదిలి విజయవంతం చేయ్యాలని టీపీటీఎఫ్ టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళరావు పిలుపునిచ్చారు. స్థానిక ఉన్నతపాఠశాల నేలకొండపల్లి సెన్సెస్ శిక్షణా తరగతుల నందు నందు పాల్గొని సదస్సుని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరంఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. విద్య అందరికీ సమానంగా అందకుండా విధానాలు రూపొందిస్తున్న తున్నదని అవేదనవ్యక్తం చేశారు. విద్యారంగానికి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు నిధులను కేటాయించడం లేదని, రేషనలైజేషన్ పేరుతో రాష్ట్ర విద్యా సదస్సుకు ముఖ్యఅతిథిగా పాఠశాల విద్యా సంచాలకులు డాక్టర్ నవీన్ నికోలస్ , అతిథిగా ప్రొఫెసర్ ఎం కోదండరాం హాజరుకానున్నారు. నూతన జాతీయ విద్యా విధానం రాజ్యాంగ విలువలు" అను అంశంపై విద్యాపరిరక్షణ కమిటీ నాయకులు ప్రొఫెసర్ హరగోపాల్ , "తెలంగాణలో అసమాన విద్య విద్యారంగ సంక్షోభం" అనే అంశంపై ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చింతకింది కాశీం పశ్చిమాసియా యుద్ధం ప్రపంచ రాజకీయాలు" అనే అంశంపై ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు కె.శ్రీనివాస్ గారువిద్యా సదస్సులో ప్రసంగించనున్నారు.ూ=జ వెంటనే



ప్రకటించి అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను అన్నింటిని ఏక మొత్తంలో చెల్లించాలని, ఉద్యోగ విరమణ పొందుతున్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని,జూూ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని,జుఝా ఆరోగ్య కార్డులకు సంబంధించిన స్పష్టమైన నిబంధనలు జారీ చేయాలని, పెండింగ్లో ఉన్నటువంటి డిఏలను వెంటనే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరావు రామారావు మండల సబ్ కమిటీ బాధ్యతలు చీనా నాగేశ్వరరావు, జ్యోతిర్మయి, జ్యోతి, కోటేశ్వరరావు,గోవింద్ రెడ్డి, రవి, తదితరులు పాల్గొన్నారు..

# ఎంపీ వద్దిరాజు చొరవతో అందుబాటులోకి పెట్రోల్, డీజిల్



**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఏప్రిల్, 28**

: గడిచిన రెండు రోజులుగా సరఫరా లేక, బంకులు మూతపడటంతో ఏర్పడ్డ పెట్రోల్, డీజిల్ కొరత ఇప్పుడు సమసిపోయింది. బిఆర్ఎస్ ఎంపీ, పెట్రోలియం, సహజవాయువు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు అయిన వద్దిరాజు రవిచంద్ర చొరవ ఫలితంగా జిల్లాలో 24 గంటల్లో పెట్రోల్ డీజిల్ అందుబాటులోకి వచ్చింది. ఆయిల్ సరఫరా కంపెనీలు బీపీసీఎల్, ఐఓసీఎల్, హెచ్ పీసీఎల్ ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడి ఆయిల్ ట్యాంకర్లను రిటైల్ అవుట్ లెట్ లకు తక్షణమే పంపి కొరతను నివారించాలని చేసిన సూచన మేరకు ఆయా కంపెనీలు స్పందించి సరఫరాను వేగవంతం చేశాయి. ఆ మేరకు ఖమ్మం జిల్లాకు సోమవారం150 ఆయిల్ ట్యాంకర్ల లోడు సరఫరా కాగా, మంగళవారం మరో 100 ట్యాంకర్ల లోడు సరఫరా కానుంది. దీంతో మంగళవారం రాత్రి నుంచి జిల్లాలోని అన్ని బంకుల్లో పెట్రోల్, డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉండే అవకాశం ఉంది. ప్రజలెవరు ఆందోళన చెందవద్దని, అవసరానికి మించి పెట్రోల్, డీజిల్ నిల్వ చేయవద్దని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కోరారు.

**ఎంపీ రవిచంద్రకు పెట్రోలియం డీలర్ల కృతజ్ఞత**

పెట్రోల్ డీజిల్ కొరతపై చొరవ చూపాలని తాము కోరిన వెంటనే ఆయా కంపెనీల ఉన్నతాధికారులతో మాట్లాడి కేవలం 24 గంటల్లోనే సమస్యను పరిష్కరింపజేసిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు ఖమ్మం జిల్లా పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర ప్రగడ రంగనాథ్, ప్రధాన కార్యదర్శి కూరపాటి మంజుల కృతజ్ఞతలు తెలిపారు. డీలర్ల సమస్యల పరిష్కారంలో ఆయన ఎల్లప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు. ఆయిల్ కంపెనీల నుంచి సరఫరా మెరుగుపడినందున.. అన్ని బంకులు ఎప్పటిలాగానే యధావిధిగా వినియోగదారులకు తమ సేవలందిస్తాయని పేర్కొన్నారు.




# కందాల విరాళం అందుకున్న గ్రామస్తులు

**ఆలయ నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే కందాల రూ 2 లక్షల ఐదు వేలు విరాళం**

**మే 9 నుండి 12 వరకు స్వామి వారి ప్రతిష్ట మహోత్సవం**

**11న భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం**

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.**

ఖమ్మం జిల్లా పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి అనునిత్యం తన దైవభక్తిని చాటుకుంటున్నారు. నియోజకవర్గంలో ఎక్కడ నూతన దేవాలయం నిర్మాణం జరిగిన విరాళాలు అందిస్తూ ఆలయాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారు. తాజాగా నేలకొండపల్లి మండల పరిధిలోని భైరవునిపల్లి గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో "స్వామి ప్రతిష్టాపన కార్యక్రమానికి కందాళ ఉపేందర్ రెడ్డి రెండు లక్షల ఐదు వేల రూపాయలు విరాళం అందించినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు గౌడ సంఘం ప్రతినిధులు తెలిపారు సోమవారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడారు. పాలేరు నియోజకవర్గంలో నూతనంగా నిర్మించిన ఆలయాలు చర్చిలు, మసీదులు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి సహకారంతోనే అత్యంత అందంగా అద్భుతంగా తీర్చిదిద్దుకోవడం జరిగిందన్నారు. వారి చలువతోనే నియోజకవర్గంలో అనేకమంది అనారోగ్య కారణాలతో మరణించిన బాధిత కుటుంబాలకు తన సొంత ఖర్చులతో పదివేల రూపాయల స్కీముతో పాటు రోడ్డు ప్రమాదాలలో గాయపడిన బాధిత కుటుంబాలకు, పై చదువులు చదువుకునేందుకు పేద విద్యార్థులకు కోట్లాది రూపాయలు అందించి ఆదుకున్నారన్నారు. రాబోయే రోజుల్లోనూ



ఆలయ అభివృద్ధికి మరింత తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఆలయ నిర్మాణానికి విరాళం అందించిన మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డికి, సహకరించిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్యకు దేవాలయ నిర్మాణ కమిటీ, భైరవునిపల్లి గ్రామ గౌఢ సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మే నెల 11న శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. భైరవునిపల్లి గ్రామంలో మే 9 నుండి 12 వరకు జరుగే శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్ట ఖర్చులతో పాటు మే 11 న అన్నదాన కార్యక్రమాన్ని కూడా పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, విజయమ్మ దంపతుల సహకారంతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘీయులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ, భైరవునిపల్లి గౌడ సంఘం తెలిపారు.

# వరంగల్లో రబీ క్రాపు, మిల్లర్ల సమస్యపై కార్యవర్గ సమావేశం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మంగళవారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ , హంటర్ రోడ్డు నందు 2025-26 రభీ క్రాపు మిల్లర్ల సమస్యలు గురించి కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగినది , రబీ క్రాప్ లో వచ్చే వడ్లను వర్కింగ్ చేసి బాయిల్డ్ 5% , రా రైస్ 10% నూక శాతం తో బియ్యం పెట్టే విధంగా ప్రభుత్వ నిబంధనలు ఉన్నవి కానీ ప్రస్తుత రబీ క్రాప్ ఎండల కారణంచేత పూర్తిగా బాయిల్డ్ సరుకు రావటము జరుగును కావున ప్రభుత్వం వారు చెప్పిన నూక శాతంతో మిల్లర్లు బియ్యం పెట్టుటకు ఇట్టి దాన్యము ఎట్టి పరిస్థితుల్లో సహకరించదు , వడ్ల సేకరణ విధానము లోగా ఉన్న పద్ధతిని అవలంబించాలని కోరుచున్నాము , ధాన్యము కొనుగోలు చేసే కొత్త నిబంధనలో క్షేత్రస్థాయిలో వచ్చే ఇబ్బందులు అధికం , గత కొద్దిరోజులుగా వరంగల్ జిల్లా రైస్ మిల్లర్లు , రైస్ మిల్లర్ల ప్రతినిధులు , అధికారుల పైన కొన్ని పత్రికలు అవాస్తవాలను రాస్తూ మిల్లర్లు, అధికారుల విధులకు ఆటంకము కలిగించే విధంగా ప్రవర్తించుచున్నారు , వరంగల్ జిల్లా రైస్ మిల్లు సంఘం రాష్ట్రములో అన్ని సంఘాల వారిని పరిపాలన సౌలభ్యం కొరకు సభ్యుల వద్ద కావలసిన ఫండ్ మాత్రమే వసూలు చేయటము జరుగుచున్నది ఇట్టి ఫండ్ సేకరణకు సంబంధించిన ప్రతి విషయము రైస్ మిల్లు సంఘము అంతర్గత ఆడిటు లెక్క వివరము అందరి సభ్యులకు తెలియపరచడం జరుగుచున్నది కానీ ఇట్టి విషయాలను తప్పుగా చూపిస్తూ రైస్ మిల్లు సంఘ నాయకులను , సంఘ నాయకుల ద్వారా అధికారులు అనే భావనతో , సంఘ నాయకులను వ్యక్తిగతంగా అవమాన పరుస్తూ పత్రికలలో ప్రచురించడం జరుగుతున్నది కాబట్టి ఇట్టి విషయాలను ఈరోజు జరిగిన కార్యవర్గ సమావేశం ముక్తకంఠంతో ఖండిస్తూ తీర్మానించనైనది ఈ విషయాన్ని పత్రిక పరంగా తెలియపరచడం జరుగుతున్నది , ఇటువంటి తప్పుడు కథనాలు తిరిగి పునరావృతం అయినచో న్యాయపరమైన చర్యలకు వెనుకాడమని తీర్మానించనైనది తెలిపారు.





# డివిజన్లోని ముఖ్య కూడలిలో వరంగల్ మహా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో.

**5 ఐమాస్ లైట్లు టవర్ లు ఏర్పాటు.**

**40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి.**

మంగళవారం రోజున గుర్తు ప్రతాప్ నగర్ లో నవీద్ బాబా గడి ముందు ఉన్న జంక్షన్ లో నూతనంగా హాయ్ మాస్ టవర్ ను ఏర్పాటు చేసిన దానిని కార్పొరేటర్ మరుపల రవి ఉర్సు దర్గా పీఠాధిపతి ఉబేద్ బాబా తో కలిసి ఐ మాస్ లైట్ టవర్ ను ప్రారంభించినారు కార్పోరేటర్ మరుపల్ల రవి మాట్లాడుతూ డివిజన్లో కొన్ని ప్రాంతాలలో లో వోల్టేజీ సమస్య వలన ప్రజలు బాధపడుతున్నందున ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ద్వారా నూతనంగా రెండు ట్రాన్స్ఫారంలు ఏర్పాటు కాబోతున్నాయని డివిజన్లో నూతనంగా వెలిసిన కాలనీలలో 70 కరెంటు స్తంభాలు వేయుటకు మంజూరు అయినాయని త్వరలో కార్యరూపం దాచుతుందన్నారు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉర్సు దర్గా పీఠాధిపతి ఉబేద్ బాబా నాయకులు వనం కుమార్, శెట్టి మోహన్, ఎండి ముజాహిద్, ఎండి రెహమత్ పాషా, రషీద్ భాయ్, ముజ్జు ఫరీద్, వాజు జాఫర్, మునిగాల



ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహం - బతుకు ఆగం.

**ఐ సి డి ఎస్ వరంగల్ ప్రాజెక్టు ఉర్సు సెక్టార్ సూపర్వైజర్ బత్తిని రమాదేవి.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**




41 డివిజన్ హరిజనవాడ 1 ఉర్సుటు అంగన్వాడీ కేంద్రంలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ ఐదవ తీమ్ చైల్డ్ సేఫ్టీ ప్రొటెక్షన్ సే నోట్ టు డ్రగ్స్ కార్యక్రమము ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సూపర్వైజర్ బత్తిని రమాదేవి మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయరాదని పిల్లలు ఎక్కువ ఫోన్లకు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని అమ్మాయి రక్తహీనతకు గురికాకుండా ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలని కేవలము చదువు పైన ధ్యాస పెట్టాలని తెలిపారు తల్లితండ్రులు వా రి పిల్లలకు సౌకర్యాలు కల్పించడమే కాకుండా భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు బాల్య వివాహాలు బాల కార్మికులు పిల్లల్ని ఏ రకంగా వేధించిన కూడా 1098 ఫోన్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎల్ఎంసి కమిటీ సభ్యులు సుహాని హాయ్మతి రజియా అన్వర్ రామ తులసి యుక్తవయసు బాలికలు అంగన్వాడీ టీచర్లు జయ సుహా సిని శాంతకుమారి స్వర్ణలత సుజాత ఆయాలు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

## నర్సంపేట్ రోడ్ లోని ఓ సిటీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో.

### హనుమాన్ మాలవేసిన భక్తులకు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన.

### టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని నర్సంపేట్ రోడ్ లోని ఓ సిటీ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ దీక్ష లో ఉన్న భక్తులకు మహా అన్నదానాన్ని ప్రారంభించిన టిపిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్ గంద్రకోటి రవి రాణి దంపతుల ఆధ్వర్యంలో మహ అన్నదాన కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ 41 రోజుల పాటు హనుమాన్ మాలవేసి దీక్షలో ఉంటారని అన్నారు హనుమాన్ మాలవేసిన భక్తులకు మహ అన్నదానం చేయడం గొప్ప విషయం అని అన్నారు మహా అన్నదానం చేసిన గంద్రకోటి రవి రాణి దంపతులను అభినందించారు ఇంకా ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు చింతలపాటి శ్రీనివాస శర్మ చింతలపాటి శేషు కుమార్ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి హనుమాన్ మాల వేసుకున్న భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## దివ్యాంగులకు సమాన అవకాశాలే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం.

### ట్రై సైకిళ్లు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లను పంపిణీ చేసిన.

### పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా మహిళా అభివృద్ధి, శిశు, దివ్యాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాలకు చెందిన 94 మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, మోటార్ సైకిళ్లు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లు, ఇతర సహాయ ఉపకరణాలను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, చైర్మన్ ముత్తినేని వీరయ్య తో కలిసి లబ్ధిదారులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరికరాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగులకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.సమాజ అభివృద్ధిలో దివ్యాంగుల పాత్ర ఎంతో ముఖ్యమని,వారి సామర్థ్యాలను ప్రోత్సహించడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తున్నారని తెలిపారు. దివ్యాంగుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఉపకరణాలను పంపిణీ చేస్తోందని అన్నారు.ప్రభుత్వం అందిస్తున్న సహకారం, అవకాశాలను సద్వినియోగం చేసుకుని దివ్యాంగులు సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. దివ్యాంగులు సమాజంలో సమాన అవకాశాలతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు.



## బి ఆర్ ఎస్ పార్టీ..అధికారంలోకి వస్తుంది.

### టిఆర్ఎస్ నాయకులు మేచి నేని నవీన్ రావు

నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి

గంగాధర మండలంలో గులాబీ నాయకులు మాట్లాడుతూ..గంగాధర మండలం లో నీ 33 గ్రామ లో వున్నా గ్రామం శాఖ అధ్యక్షులు మండలపార్టీ అనుబంధం శాఖ లు మరియు గులాబీ కార్యాకర్తలు పార్టీ కోసం శ్రమించిన అందరికి నాకు సహకారం అందించి అందరికి.ధన్యవాదములు రాబోయే రోజు లలో కుడా నాకు ఏ బాధ్యత ఇచ్చిన పార్టీ కోసం పని చేస్తా.అన్ని కొత్త కమిటీ లు వేసిన తరువాత కుడ పార్టీ బలోపేతం.సభ్యత్వం లు మండలంలో విశ్రుత స్థాయి లో చేసుకొని ముందుకు వెళ్ళాలి..... అప్పుడు నాపై నమ్మకం తో నాకు పార్టీ ప్రెసిడెంట్ గా అవకాశం ఇచ్చిన మాజీ శాసనసభ్యులు రవిశంకర్ కి పార్టీ నాయకులు వినోద్ కుమార్ నన్ను ఆదరించే టిఆర్ఎస్ నాయకులకు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.



# మాజీ శాసనసభ్యులు, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు మార్తినేని ధర్మ రావుని

## పరామర్శించిన రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకట రమణ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

నర్సంపేట కు చెందిన ఆర్టీసీ కార్మికుడు, బస్ డ్రైవర్ శ్రీ శంకర్ గౌడ్ ఆత్మహత్య అనంతరం నర్సంపేట లో కేంద్ర సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ తో 24, ఏప్రిల్ రోజున (శుక్రవారం) ధర్నాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎం. ధర్మారావు కి అకస్మాత్తుగా ఛాతీ నొప్పితో తీవ్ర అస్వస్థతకు గురైనారు. మొదటగా హన్మకొండ లోని రోహిణి హాస్పిటల్ లో చికిత్స అందించి, తరవాత హైదరాబాద్ గచ్చిబౌలిలో ఉన్న ఆసుపత్రిలో 2 రోజులు ×జఖ లో చికిత్స అనంతరం, రూమ్ కి షిఫ్ట్ చేశాక , డాక్టర్ వన్నాల వెంకటరమణ వారి సతీమణి ణతీ పావన వెళ్ళి ధర్మారావు గారి ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు తెలుసుకున్నారు. అస్వస్థతకు గురైన మొదటి రోజుతో పోల్చితే, నేటికి తన ఆరోగ్యం మెరుగుపడటం చూసి డాక్టర్ వన్నాల సంతృప్తి వ్యక్తం చేశారు. ధర్మ రావు వీలైనంత త్వరగా, సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ.



# ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ 2026-2027 అడ్మిషన్లపై అవగాహన సదస్సు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

కొత్త వాడ లోని పద్మ శాలి వెల్ఫేర్ టెస్ట్ భవన్లో మంగళవారం ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైండ్లూమ్ టెక్నాలజీ ఐ ఐ హెచ్ టి కళాశాలలో మూడవ సంవత్సర అడ్మిషన్ల కొరకు అవగాహన సదస్సు చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు శ్రీకాంత రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా హైదరాబాద్ ఐఐఎస్టీ టెక్స్టైల్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపాల్ ఓఎస్టి వి. హిమజ కుమార్, టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటే శ్వర్ల నేత పాల్గొన్నారు. చిప్ప వెంకటేశ్వర్లు నేత మాట్లాడుతూ గతం లో హ్యాండ్లూమ్ టెక్నాలజీ కోర్సుల్లో చేరాలంటే తమిళనాడులోని సేలం, ఆంధ్రలోని వెంకటగిరి ప్రాంతాలలో అడ్మిషన్ల ఉండేవని అక్కడ సీట్లు తక్కువ కాంపిటీషన్ ఎక్కువగా ఉండటం మూలంగా తెలంగాణ పిల్లలకు సీట్లు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో ఇన్స్టిట్యూట్ ను ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వాని కి వినతులు ఇచ్చినప్పటికీ పెడచెవిన పెట్టిందన్నారు. మంత్రి కొండా సురేఖ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వినతులు ఇవ్వగా కేంద్ర ప్రభుత్వం ద్వారా అనుమతులు తీసుకొచ్చి హైదరాబాదులో శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో 60 సీట్లతో చేనేత, టెక్స్టైల్ టెక్నాలజీ డిప్లమా కోర్సును ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఓ ఎస్ డీ హిమాజా కుమార్, మాట్లాడుతూ కళాశాలలో అడ్మిషన్లు తీసుకునే విద్యార్థులు పదవ తరగతి లేదా సమానమైన పరీక్షలలో ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. జులై నెల ఒకటవ తేదీ నాటికి బీసీ జనరల్ కేటగిరి పిల్లలు గరిష్ట వయోపరిమితి 23 సంవత్సరాలు, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల వారికి గరిష్ట వైయోప రిమితి 25 సంవత్సరాలు ఉండాలన్నారు. కోర్సు వ్యవధి మూడు సంవత్సరాలలో ఆరు సెమిస్టర్లు ఉంటాయని ప్రతి విద్యార్థికి రాష్ట్ర ప్రభుత్వం రూ 2500 రూపాయల స్టైఫండ్ ఇస్తుందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి సం వత్సరానికి రూ 4050 రూపాయలు మాత్రమే ఫీజుగా తల్లిదండ్రులు చెల్లించాలన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం క్యాంపస్ నాంపల్లి హైదరాబాద్ కి దగ్గరలో వసతి సదుపాయాలు కల్పించబడతాయని తెలిపారు. చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పూర్తి చేసిన దరఖాస్తులు కమిషనర్ చేనేత మరియు జౌళి శాఖ కార్యాలయం, చేనేత



భవన్, మూడవ అంతస్తు నాంపల్లి హైదరాబాద్ కు రిజిస్టర్ పోస్టు ద్వారా గాని సంబంధిత జిల్లా సహాయ సంచాలకులు చేనేత మరియు జౌళి శాఖ వారి కార్యాలయం నందు గాని సమర్పించాలని కోరారు. ఒకే విద్యా సంవత్సరంలో అన్ని సబ్జెక్టులు పాస్ ఐన విద్యార్థిని విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం 50,000 వేల రూపాయలు బహుమతిగా అందిస్తుందని చిప్ప వెంకటేశ్వర్లు అన్నారు. అనంతరం 20026-27 విద్యాసం వత్సరానికి అడ్మిషన్లు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజనల్ మార్కెటింగ్ ఆఫీసర్ బొట్టు వెంకటేశ్వర్లు, డెవలప్ మెంట్ ఆఫీసర్ సోమ సుదీర్, యెలుగం చిన్నకొమురయ్య, సహకార సంఘాల అధ్య క్షులు పంతగాని శ్రీనివాస్, యెలుగం రవిరాజ్, కొలిపాక మదనయ్య, చిన్న భద్రయ్య, రాజేందర్, అడిగొప్పుల సంపత్, యెలుగం సాంబయ్య, కూరపాటి సంపత్, కుమారస్వామి, శంకర లింగం, దాసరి రాజశేఖర్, బొద్దుల సుప్రియ, చిలుక శ్రీధర్, మాటేటి రాములు పాల్గొన్నారు.

# మే 5న ఉద్యోగుల నిరాహార దీక్ష...

### తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్

నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి



జేయేసీ ఆధ్వర్యంలో ఈరోజు జేఏసీ భాగస్వామ్య పక్షాలతో అత్యవసర సమావేశం నిర్వహించబడింది. తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో మే 5వ తేదీన నిర్వహించనున్న ఒక్కరోజు నిరాహార దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రతి ఉద్యోగి పెద్ద ఎత్తున పాల్గొనాలని మారం జగదేశ్వర్ పిలుపునిచ్చారు. ఉద్యోగుల హక్కుల సాధన కోసం అందరూ ఐక్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామస్థాయికి చేరవేసి సమర్థవంతంగా అమలు చేసే వారు ప్రభుత్వ ఉద్యోగులేనని, అలాంటి ఉద్యోగుల సంక్షేమాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. అయితే ఉద్యోగుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని, అనేక కీలక సమస్యలు సంవత్సరాలుగా పెండింగ్‌లోనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఆరు నెలలకు ఒకసారి ఇవ్వాల్సిన డీఏలు, సంవత్సరానికి ఒకసారి ఇవ్వాల్సిన ఇంక్రిమెంట్లు, ఐదు సంవత్సరాలకు ఒకసారి అమలు చేయాల్సిన పీఆర్సీ వంటి హక్కులను కాలానుగుణంగా అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. 01-07-2023 నుండి అమలు కావాల్సిన పీఆర్సీ ఇప్పటికీ అమలు కాలేదని, గత ప్రభుత్వం ఇచ్చిన 5 శాతం ఇంటరిమ్ రిలీఫ్‌తోనే ఉద్యోగులను సరిపెట్టడం జరుగుతోందని పేర్కొన్నారు. అలాగే 2024 జూలై నుండి 2026 జనవరి వరకు రావాల్సిన ఐదు డీఏలను పెండింగ్‌లో ఉంచడం అన్యాయమని తెలిపారు.ఉద్యోగుల జీపీఎఫ్ డబ్బులు, సరెండర్ లీవ్ బిల్లులు, టీజీఎల్ఐఎఫ్ ఇన్సూరెన్స్ బిల్లులు, వివిధ రకాల ఏరియర్స్ సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉండటంతో ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఓపీఎస్ పునరుద్ధరణపై ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని, సీపీఎస్ రద్దుపై ఎలాంటి స్పష్టమైన చర్యలు తీసుకోలేదని విమర్శించారు.హెల్త్ కార్డు పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, ఎంపానెల్డ్ హాస్పిటల్స్‌ను ఖరారు చేయకపోవడం వల్ల ఉద్యోగులు వైద్య సేవల విషయంలో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్‌లో జరుగుతున్న జాప్యంపై కూడా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులందరూ ఒకే స్వరంతో తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని జేఏసీ నాయకులు గట్టిగా డిమాండ్ చేశారు. జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో జరిగే మే 5 నిరాహార దీక్ష కార్యక్రమంలో ప్రతి ఉద్యోగి పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి కన్వీనర్ మడిపల్లి కాళీచరణ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి కటకం రమేష్ పేంద్యల కేశవ రెడ్డి వివిద ఉపాధ్యాయ సంఘ నాయకులు తిరుపతిరావు జయపాల్ రెడ్డి సుంకిశాల ప్రభాకర్ రావు చింతపల్లి అశోక్ జైపాల్ రెడ్డి కోట రామస్వామి శంకర్ జాలి మహేందర్రెడ్డి జకోజి వెంకటేశ్వర్లు చంద్రమౌళి వివిధ సంఘాల సంబంధించిన నాయకులు డాక్టర్ అరవింద్ రెడ్డి సర్దార్ హర్మీందర్ సింగ్ శారద సునీత సరిత సబిత సుస్మిత శైలజ రాగి శ్రీనివాస్ రమేష్ గౌడ్ మారుపాక రాజేష్ భరద్వాజ్ పోలు కిషన్ వెలిచాల సుమంతరావు రోహిత్ వెంకట్ రెడ్డి తాళ్ళపెల్లి రాంమోహన్ బోనాల రవి వంశీ రమేష్ లవ కుమార్ కరుణాకర్ జీనన్ ఆనందం తదితరులు పాల్గొన్నారు

# శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా పదవరోజు









## వసంతోత్సవం, విమానక సేవ, సర్వభూపాల వాహన సేవ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

కాకతీయుల రాజధాని ఏకశిలా నగరంగా చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఈ రోజుతో పదవ రోజుకు చేరుకున్నాయి. అమ్మవారికి ఉదయం గం॥ 04-00లకు నిత్యాహ్నికం పూర్తిచేసి చతుస్థానార్చన జరిపిన తర్వాత అమ్మవారికి వసంతోత్సవం నిర్వహించారు. ఉదయం విమానక సేవ (సర్వభూపాల వాహన సేవ), సాయంకాలం చతురస్త్రసేవ పై అమ్మవారిని ఊరేగించారు. అమ్మవారికి బలి ఉత్సవం జరిపిన పిమ్మట విమానక సేవ వైభవంగా నిర్వహించారు. సాయంకాలం చతురంతసేవ కూడా అత్యంత వైభవంగా నిర్వహింపబడినది. బ్రహ్మోత్సవాలలో ఈ రోజు ఉభయదాతలుగా హైదరాబాదు వాస్తవ్యులు అమంచి నాగపరిమళ-శ్రీనివాస రావు దంపతులు రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ ఆవునూరి రాంమూర్తి ఆధ్వర్యంలో అనేకమంది కుమ్మరి కుల పెద్దలు అమ్మవారికి పట్టువస్త్రాలు, పూలు, పండ్లు, పూజాద్రవ్యములు శిరస్సు మీద ధరించి మేళతాళాలతో వేదస్వస్తితో గుడిలోనికి ప్రవేశించి అమ్మవారికి సమర్పించారు. అనంతరం అమ్మవారికి షోడశోపచారపూజ జరిపి అమ్మవారి అనుజ్ఞతో స్నపనమండపంలోకి ప్రవేశించి అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. తదుపరి నారీమణులచే అమ్మవారికి కుంకుమార్చన జరుపబడిన తర్వాత హోమం జరిపారు. ఆ తర్వాత అమ్మవారికి వాహన సేవ నిర్వహించారు. సాయంకాలం సర్వభూపాల వాహన సేవ కూడా వైభవంగా నిర్వహించబడినది. ఈ రోజు కార్యక్రమాలకు తెలంగాణా రాష్ట్ర కుమ్మరి సంఘం వారు పూజాదికములు నిర్వహింపజేయడమే గాక దాదాపు 1500 మందికి మహాన్నదానం కూడా నిర్వహించారు. ఈ రోజు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు కుమ్మరి బాలకృష్ణ ప్రజాపతి, అఖిల భారత కుమ్మరి సంఘం అధ్యక్షులు శ్రీ మిడిదొడ్డి శివానందం, కార్యదర్శి చిలువేరు శంకర్ కుమ్మరి సంఘం ప్రముఖులలో ఆమంచి అనిల్ కార్తీక్-రాజేశ్వరి, శ్రీ ఆమంచి ధర్మరాజు-వందన, జిల్లా అధ్యక్షులు రుద్రారపు కుమారస్వామి ప్రజాపతి, కందికొండ వేణుగోపాల్, కుమ్మరి వృత్తిదారుల సంఘం అధ్యక్షులు శ్రీ నేదునూరి రాజేందర్, డా॥ రాజ్ గోపాల్, నాంపల్లి ప్రభాకర్, ఇజ్జగిరి రమేష్ మూర్తి, ఓదెల రమేష్, డా॥ శంకర్ జిల్లా కార్యదర్శి కవిత తదితరులతోపాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాలనుండి కుమ్మరి కుల సభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. సాయంకాలం చతురస్త్రసేవ వరంగల్ ఉమ్మడి జిల్లా రజక సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించబడింది.

## నర్సింగ్ కళాశాల మరియు గిరిజన మహిళ హాస్టల్‌లో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహణ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆదేశాల మేరకు ఉదయం 11:00 గంటలకు స్థానిక నర్సింగ్ కళాశాలలో మరియు గిరిజన మహిళ హాస్టల్‌లో షీ టీం ఆధ్వర్యంలో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో షీ టీం కానిస్టేబుళ్లు పి. సౌజన్య, ప్రవీణ్, భూమయ్య, ఎం. అనిల్ కుమార్ మరియు పార్వతి పాల్గొని విద్యార్థులు, అధ్యాపకులకు వివిధ సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లింగ వివక్షత, లింగ పక్షపాతం, స్త్రీ ద్వేషం, పితృస్వామ్యం, బాలలపై దుర్వినియోగం (చైల్డ్ అబ్యూస్), బాల్య వివాహాలు (చైల్డ్ మ్యారేజ్), సెక్స్ మరియు జెండర్ మధ్య తేడాలు, జెండర్ బయాస్ వంటి కీలక అంశాలపై వివరంగా చర్చించారు. సమాజంలో మహిళలు మరియు బాలికల భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అదేవిధంగా, మహిళలు మరియు బాలికలపై ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా లేదా ఈవ్ టీజింగ్ వంటి ఘటనలు చోటు చేసుకున్నా వెంటనే స్పందించేందుకు షీ టీం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. ఇలాంటి సందర్భాల్లో షీ టీం టోల్ ఫ్రీ నంబర్ 8712686094 కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించడం, మహిళల భద్రతపై స్పష్టమైన అవగాహన కల్పించడం లక్ష్యంగా నిర్వహించబడింది.









## బూరుగుపల్లి గ్రామంలో బాల్య వివాహాల పట్ల అవగాహన కార్యక్రమం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో బాల్య వివాహల పై అంగన్వాడి సెంటర్లో సంబంధించిన మహిళలకు కిషోర బాలికలకు అవగాహన కల్పించారు వివాహం వయసు వచ్చే వరకు బాల్య వివాహాలను అరికట్టాలని మీకు ఎక్కడైనా తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు తెలుపారు చిన్న వయసులో పెళ్లి చేసుకుంటే ఎదురయ్యే సమస్యలు చాలా ఉంటాయని శారీరకంగా మానసికంగా ఎన్నో ఇబ్బందులకు గురవుతారని తెలిపారు ఇచట పిల్లల కు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల జిల్లా సంబంధించిన ఐసిపిఎస్ అధికారులు బూరుగుపల్లి సర్పంచ్ ఏఎన్ఎం శ్యామల అంగన్వాడి టీచర్ పుష్పలత రాజేశ్వరి ఆశ వర్కర్ భారతి మరియు మహిళ సంఘాల గ్రామ కమిటీల మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# హిందువుల ఐక్యత జాతీయ సమైక్యతకు పునాది.

## ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ ప్రచార ప్రముక్ తరిగొప్పుల శంకరయ్య జీ

నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి

శ్రీ అభయాంజనేయ స్వామి సహిత జిటేశ్వర కాశి విశ్వనాథ హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో రేణుకుంట ఉప మండల కేంద్రంలో ఘనంగా హిందూ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ ప్రచార ప్రముక్ తరిగొప్పుల శంకరయ్య జీమాట్లాడుతూ, హిందువుల ఐక్యత జాతీయ సమైక్యతకు, దేశ రక్షణకు పునాదిలాంటిదన్నారు. సనాతన ధర్మ పరిరక్షణకు హిందూ ఐక్యత అత్యంత అవసరమని, కుల ,ప్రాంతీయ విభేదాలను పక్కనపెట్టి హిందువులందరూ ఒకే కుటుంబంగా భావించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపనకు వంద సంవత్సరాలు పూర్తయ్యాయని, ఈ కాలంలో సంఘం దేశహితం, మాతృభూమి సేవ, హిందూ సంస్కృతి పరిరక్షణ కోసం నిరంతరం పనిచేసిందన్నారు. వందేళ్ల ఉత్సవాల భాగంగా 'పంచ పరివర్తన్' దిశగా సమాజంలో మార్పు తీసుకురావడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. సామాజిక సమరసత, సంస్కృతి-సాంప్రదాయాల పరిరక్షణ, పర్యావరణ సంరక్షణ, కుటుంబ ప్రబోధన్, పౌర నియమావళి వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా సంఘం కృషి చేస్తోందన్నారు. ఈ సందర్భంగా మహిళా వక్త శ్రీమతి లెక్కల రమాదేవి , విష్ణు సేవనంద స్వామిజీ మాట్లాడుతూ, సనాతన ధర్మం, సంస్కృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. దేశభక్తి, జాతీయ భావం పెంపొందించుకోవాలని, విదేశీ ప్రభావాలను ఎదుర్కొనేందుకు సమాజంలో హిందూ ఐక్యత అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్షులు దేవా రాజు , సమితి బాధ్యులు, వివిధ గ్రామాల సర్పంచ్ ఉప సర్పంచ్ ,వివిధ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు మరియు భక్తులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## బోయినిపల్లి గ్రామంలో మాదక ద్రవ్యాల బాల్య వివాహాల పట్ల అవగాహన కార్యక్రమం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలోని మాదక ద్రవ్యాల మరియు బాల్య వివాహల పై అంగన్వాడి సెంటర్లో సంబంధించిన మహిళలకు కిషోర బాలికలకు మరియు బాలురకు మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు వివాహం వయసు వచ్చేవరకు బాల్య వివాహాలను అరికట్టాలని మీకు ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగినచో వెంటనే సంబంధిత అధికారులకు తెలుపాలి మరియు చిన్న వయసులో పెళ్లి చేసుకుంటే ఎదురయ్యే సమస్యలు చాలా ఉంటాయని శారీరకంగా మానసికంగా ఎన్నో ఇబ్బందులకు గురవుతారని తెలిపారు ఇచట మండల అధికారులు బోయిన్పల్లి మండల మరియు జిల్లా సంబంధించిన ఐసిపిఎస్ అధికారులు బోయినిపల్లి సర్పంచ్ నల్ల మోహన్ ఉప సర్పంచ్ మెరుపుల చందన పాలక వర్గం సభ్యులు మరియు ఏఎన్ఎం అంగన్వాడి టీచర్లు భవాని రజిత రాజ్యలక్ష్మి మరియు మహిళ సంఘాల గ్రామ కమిటీల మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## పోరండ్లలో దేవాలయానికి బోర్ వేయించిన కేంద్రమంత్రి బండి సంజయ్..

నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి



తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామంలో పెద్దగుట్ట శ్రీ వీరబ్రహ్మేంద్ర సమేత లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం అవసరాల కోసం మంగళవారం రోజున కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బోర్ వెల్ వేయించారు . పోరండ్ల సర్పంచ్ అసోద శ్రీనివాస్ కొబ్బరికాయ కొట్టి బోర్ వెల్ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నీలం ఓదేలు వార్డు సభ్యులు గడ్డం రమేష్, పార్నంది అనూష రాజు, కిన్నెర భూమయ్య, అసోద రాజయ్య, బత్తిని రమ్య శ్రీకాంత్, నాంపల్లి సత్తయ్య, మాజీ ఎంపీటీసీ తొడెంగ కొమురయ్య, బిజెపి మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్, నాయకులు కిన్నెర అనిల్ కుమార్, వేల్పుల ఓదేలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.